నవతెలంగాణ
1
మహబూబ్‌నగర్
ఆదివారం | మార్చి 31, 2024 | www.navatelangana.com

తనిఖీలో డబ్బు పట్టివేత

నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల కేంద్రంలో చెక్‌పోస్ట్ వద్ద శనివారం సాయంత్రం కర్నూలు జిల్లా నంద్యాల కు చెందిన గోవర్ధన్ ఆయనతో పాటు మరొకరు రెండు లక్షల ఇరవై వేల రూపాయలు తీసుకుపోతుండగా చెక్‌పోస్ట్ వద్ద ఎస్సై త్రిపాజి పట్టుకున్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా వెళుతున్న వారిని డబ్బు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. పోలీస్ సిబ్బంది ఉన్నారు.


డబ్బును స్వాధీనం చేసుకున్న పోలీసులు

చేప గొంతులో ఇర్కొని వ్యక్తి మృతి

- బాలానగర్ మండల పరిధిలోని మోతీగణపూర్ ఘటన

నవతెలంగాణ- బాలానగర్

చేప గొంతులో ఇర్కొని వ్యక్తి మృతి చెందిన ఘటన బాలానగర్ మండల పరిధిలోని మోతీగణపూర్ శనివారం చోటుచేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బాలానగర్ మండల పరిధిలోని మోతీగణపూర్ గ్రామపంచాయతీ మేడిగడ్డ తాండకు చెందిన లీల్యానాయక్ (45). శనివారం చెరువులో తోటి వ్యక్తులతో చేపలు పట్టడానికి వెళ్లాడు.అ సమయంలో ఒక చేపను నోట్లో పట్టుకొని మరో చేపను వలలో తీయడానికి వెళుతున్నాడు. చేప గొంతులోకి వెళ్లగా ఊపిరి ఆడక అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. తోటి వ్యక్తులు అతనిని తాండాకు తీసుకువచ్చారు.

పాలమూరుకు ఏమి చేసిండనీ మోడీని చూసి ఓట్లు వేయాలి

- అరుణమ్మ పుట్టినిల్లు మెట్టినిల్లు అభివృద్ధిపై చర్చకు సిద్ధమా
- కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి



నవతెలంగాణ- మహబూబ్ నగర్

మోడీ 10 ఏళ్ల పాలనలో వెనకబడిన పాలమూరు జిల్లాకు ఏమి చేసిందని ఓట్లు వేయాలని కాంగ్రెస్ పార్టీ అధికారం ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి బీజేపీ అభ్యర్థి డీకే అరుణమ్మ ప్రశ్నించారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ నివేదిక ప్రకారం భారతదేశంలో ఈ 10 ఏళ్లలో మూడింతల నిరుద్యోగ పెరిగిందని వారు తెలిపారు. ఈ సంస్థ 5 ఏళ్లకు ఒక్కసారి సమగ్ర సర్వే చేసి ప్రపంచానికి వెల్లడిస్తాదని తెలిపారు. 2019 ఎన్నికల మోడీ ఏడాదికి కోటి ఉద్యోగాలు ఇస్తామని ఇచ్చిన హామీ అమలయిందని వారిని. ఆ సంస్థ నివేదిక ప్రకారం 83% గ్రామీణ యువత నిరుద్యోగులుగా మారిందని, పట్టణ ప్రాంతంలో 17 శాతం నిరుద్యోగుల జాబితాలో చేరారని తెలిపారు. దేశంలో మరోసారి ఆకలి రాజ్యం సినిమా గుర్తుకొస్తుందన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ తరఫున పోటీ చేస్తున్న డీకే అరుణమ్మ 2019 తర్వాత బీజేపీ పార్టీలో ఉండి పుట్టినిల్లు నారాయణపేటకు మంజూరైన సైనిక నిలబెట్ట లేకపోయిందన్నారు. కేసీఆర్ తో 150 కోట్లు డిపాజిట్ చేయలేక ఇక్కడి నుంచి ఆ స్కూల్ గుజరాత్ తరలిపోయిందని తెలిపారు. త్రాగునీరు, సాగునీరు లేక పోవడానికి అరుణమ్మ కారణమని మోడీ ప్రభుత్వం కర్నాటకలోని అప్పర్ భద్ర ప్రాజెక్ట్ జాతీయ హోదా ఇచ్చిన ఆమెన్ నివారించలేక పోయిందన్నారు. నవరత్నాల కంపెనీలో ఒకటైన బీఎస్ఎన్ఎల్ ఇప్పటికే మూత పడిందని 60 వేల ఉద్యోగులు రోడ్డుపైన పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్ఐసి లో ప్రజలు డిపాజిట్లు చేయడానికి భయపడుతున్నారని గుర్తు చేశారు.కరోనా సమయములో ముద్దపడ్డ లక్ష 80 వేల పరిశ్రమలు జరిపించలేని మోడీ వల్ల 13 కోట్ల మంది ఉపాధి కోల్పోయారని ఆరోపించారు. మోడీ ఈ జిల్లాకు ఏమి చేసిందో బహిరంగంగా చర్చించుకునే డీకే అరుణమ్మ గడియారం చౌరస్తా రావాలని సవాలు విసిరారు. విలేకరుల సమావేశంలో పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్ మీడియా సెల్ కన్వీనర్ బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సేవా ఆశ్రమంలో అన్నదానం

- ఘనంగా లక్ష్మారెడ్డి- శ్వేతారెడ్డిల వివాహ వార్షికోత్సవం
- బంగారి వెంకటేష్‌ను ఆశ్రమ నిర్వాహకులు అభినంధనలు



నవతెలంగాణ-బాలానగర్

పలువురి జన్మదిన వేడుకలు, పెళ్లిరోజు వేడుకల శుభ సందర్భంగా జడ్చర్ల పట్టణ శివారులోని శ్రీ సత్యేశ్వర అనాథ మానసిక దివ్యాంగుల సేవా ఆశ్రమంలో శనివారం అన్నదానం నిర్వహిస్తూ తన సేవా గుణాన్ని చాటు కుంటున్నారు రాజాపూర్ బీఆర్ఎస్ యువత విభాగం మండల అధ్యక్షులు బంగారి వెంకటేష్. జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే మాజీ మంత్రి వర్యులు డాక్టర్ చర్లకోల్ల లక్ష్మారెడ్డి-శ్వేతారెడ్డిల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరి ంచుకొని ఆశ్రమంలో అన్నదానం నిర్వహించారు. మరో మారు తన సేవా గుణాన్ని చాటుకున్నారు.ఆశ్రమంలో ఉన్న అనాథ మానసిక దివ్యాంగులకు, వృద్ధులకు అన్నదానం నిర్వహించేందుకు కృషి చేస్తున్న బంగారి వెంకటేష్ ను ఆశ్రమ నిర్వాహకులు అభినందిస్తున్నారు.తను సేవా గుణాన్ని చాటుకుంటూ ఎన్నోసార్లు ఆశ్రమంలో ఉన్న దివ్యాంగులు, వృద్ధులను గుర్తించి అన్నదానం నిర్వహిస్తున్న బంగారి వెంకటేష్‌ను ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ముడా డైరెక్టర్లు లు శ్రీకాంత్, ఇంతియాజ్, బీఆర్ఎస్ జడ్చర్ల యువత విభాగం అధ్యక్షులు వల్లూరి వీరేష్, పార్టీ రాజాపూర్ మండల ఉపాధ్యక్షులు రాచమళ్ళ యాదగిరి, పార్టీ యువ నాయకులు శివ ముదిరాజ్, బాలు ముదిరాజ్, విజయ్ కుమార్ మల్లేష్, పురుషోత్తం, రాజేష్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ముందు అన్ని పార్టీలు ఆగమే

- ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ముందు అన్ని పార్టీలు ఆగం కావాల్సిందేనని స్థానిక ఎమ్మెల్యే యానం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ప్లంబర్ అసోసియేషన్ చెందిన నాయకులు సభ్యులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న పథకాలు అమలు చేయబోయే పథకాలను చూసి ఇతర పార్టీలకు చెందిన కార్యకర్తలు నాయకులు వస్తున్నారని తెలిపారు. అందరికీ సముచిత స్థానం పార్టీలో ఉంటుందని వారు ప్రకటించారు. వచ్చే పార్లమెంటు ఎన్నికలలో భారీ మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీ చంద్రారెడ్డి గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సత్తార్ చంద్రశేఖర్ గౌడ్, మాజీ మహిళా విభాగం అధ్యక్షురాలు బి అనిత, పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజ్ కాద్రి, మీడియా సెల్ కన్వీనర్ సిజే బెనహర్, ముక్తార్ ఖాన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




ముగిసిన పది పరీక్షలు

- 18 తో ప్రారంభమై శనివారంతో ముగిసిన పరీక్షలు
- ఊపిరి పీల్చుకున్న అధికారులు
- ఉన్నత చదువుల వైపు విద్యార్థుల అడుగులు

ఈ నెల 18 నుంచి ప్రారంభమైన పదో తరగతి వార్షిక పరీక్షలు శనివారంతో ముగిశాయి. నాగర్ కర్నూల్ జిల్లాలోని 250 పాఠశాలల్లో చదువుతున్న మొత్తం 10,528 మంది విద్యార్థులు జిల్లావ్యాప్తంగా రాశారు. 59 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు రాశారు.





నవ తెలంగాణ
మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

జిల్లాలో 10వ లో తరగతి పరీక్షలు ప్రారంభం నుంచి చివరి వరకు ఎలాంటి అటుపోట్లకు తావు లేకుండా పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడం జరిగింది. పదో తరగతి పరీక్షల చివరి రోజు శనివారం సోషల్ పరీక్షకు 10503 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. 25 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాలేదు. బాలురు 52 27 బాలికలు 5332 మంది పరీక్షలను రాశారు. 10599 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోగా పదివేల 574 మంది పరీక్షలకు హాజరయ్యారు. 25 మంది గైరాజర య్యారు ఒకరు మాల్ ప్రాక్టీస్ లో పట్టుబడ్డారు. వనపర్తి లో 6906 మంది ఫీజు చెల్లించగా 6884 మంది హాజర య్యారు. 22 మంది పరీక్షలకు హాజరు కాలేదు. ఇద్దరు మాల్ ప్రాక్టీస్ కింద అధికారులకు పట్టుబడ్డారు. గద్వాలలో ?7203 మంది పరీక్ష రాయడానికి ఫీజు చెల్లించగా 71071 మంది విద్యార్థులు హాజరయ్యారు. 32 మంది పరీక్షలకు రాలేదు.

నారాయణ పేటలో 7678 మంది ఫీజు చెల్లించగా 24 మంది పరీక్షలకు హాజరు కాలేదు. పరీక్షలు ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి తెలుసుకున్నారు. టీఎస్పీఎస్సీ మొదలుకొని పలు పోటీ పరీక్షలు స్పష్టపత్రాల లీకేజీ వల్ల ప్రభుత్వం ఇప్పటికే అబాస్ పాల్ అయ్యింది. అందుకే ఎక్కడ ఎలాంటి గతంలో జరగకుండా అధికారులు అన్ని చర్యలు తీసుకున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా పరీక్షలను నిర్వహించిన చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్ట్మెంటల్ అధికారులు, 10పరీక్షల్లో పాల్గొన్న అధికారులు, సహకరించిన పోలీస్ మరియు వైద్య ఆరోగ్య సిబ్బంది సైతం పరీక్ష నిర్వహణలో సహకరించారు.డీఈఓలు ఎన్జీవోలు ఆర్డీవో లు కలెక్టర్లు సైతం పర్యవేక్షణతో పది పరీక్షలు విజయవంతం అయ్యాయి.

ఉన్నత చదువుల వైపు పయనం

ఉన్నత పదవుల వైపు విద్యార్థులు సమర్థమవుతున్నారు. ముఖ్యంగా 10 పూర్తికాగానే ఇంటర్ అడ్మిషన్ కోసం కార్పొరేట్ కళాశాలలు ప్రభుత్వ కళాశాల వైపు పరుగులు పెడతారు. ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశానికి రుసుము 2 లక్షలకు పైగానే ఉంటుంది. ఇంటర్ పూర్తి చేయడానికి ఒక్కొక్క విద్యార్థికి 5 లక్షలకు పైగా ఖర్చు అవుతుంది. ఇక ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు సైతం ఇంజనీరింగ్ చదువుల కోసం అదే స్థాయి కార్పొరేట్ కళాశాలను ఎంచుకునే ప్రయత్నం చేస్తారు. ఇక్కడ బడుగు బలహీన వర్గాలు పేదలు ఎస్సీ ఎస్టీలు సైతం ఉన్నత విద్యకు పోటీపడతారు అయితే ఆర్థికంగా బలహీనంగా ఉండడం చేత నాణ్యమైన చదువు కు దూరంగా ఉండాల్సి వస్తుందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఏప్రిల్ 1 నుంచి యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

- కొనుగోలు కేంద్రాలలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలి
- జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్

నవతెలంగాణ-మహబూబ్ నగర్

2023-24 యాసంగి దాన్యం కొనుగోలు కేంద్రాలను ఏప్రిల్ 1 నుంచి ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనం (కలెక్టరేట్) సమావేశ మందిరంలో యాసంగి 2023-24 వరిధాన్యం కొనుగోలు పై ఐ.కేపీ,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పిఏసిఎస్) కొనుగోలు కేంద్రాల ఇంచార్జులు, వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు,మిల్లర్లలతో మిరభించిన సన్నాహక సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 1 న జిల్లాలో అన్ని మండలాలలో 34 కేంద్రాలు ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం కొనుగోలు కేంద్రాలు జిల్లాలో ప్రారంభించాలని అన్నారు. జిల్లాలో 190 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఐకేపీ.ద్వారా 98 కేంద్రాలు,పిఏసిఎస్.ద్వారా 87,డిసిఎంఎస్ ద్వారా 4, మెప్మా ద్వారా 1 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయ నున్నట్లు తెలిపారు.ధాన్యం కొనుగోలుకేంద్రాలలో వేసవి దృష్ట్యా నీడ కల్పిం చేందుకు టెంట్,త్రాగు నీరు,కుర్చీలు,విద్యుత్ సదుపాయం కల్పించాలని అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రం లో టార్పాలిన్ లు,ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు, తేమ కొలిచే యంత్రాలు, ప్యాడీక్లీనర్ లు ఏర్పాటు చేసుకొని కొనుగోలు కేంద్రాలు ప్రారంభిం చాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం మార్గదర్శకాల ననుసరించి తేమ శాతం, నాణ్యత ప్రమాణాలు వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు ధృవీకరించాలని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో, మిల్లు లో ధాన్యం ఎగుమతి,దిగుమతి కి తగిన సంఖ్యలో హమాలీ లు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని రవాణా చేసేందుకు రవాణా కాంట్రాక్టర్ ద్వారా లారీలను ఏర్పాటు చేయాలన్నారు.ధాన్యం తూకం విషయం లో నిర్దేశించిన మేరకు నిబంధనలు పాటించాలన్నారు. ధాన్యం కొనుగోలులో గతంలో ఎదురైన సమస్యలు పునరావృతం కాకుండా పకడ్బందీగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలకు సూచించారు. ఈ విషయం పై కొనుగోలు కేంద్రాల నిర్వహకులు రైతులకు అవ గాహన కల్పించాలని కోరారు. రైతుల ద్వారానే ధాన్యాన్ని కొనుగోలు చేయా లన్నారు. ప్రభుత్వం గ్రేడ్- ఏ ధాన్యానికి 2203/- రూపాయల మద్దతు ధరను, సాధారణ రకానికి 2183/- మద్దతు ధర చెల్లిస్తుందన్నారు. ఈ మద్దతు ధరల పట్టికలతో కొనుగోలు కేంద్రాల వద్ద బ్యానర్లు ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎటువంటి రాజకీయ పరమై ఫ్లెక్సీలు ఉండకూడదని, ఈ విషయంలో నిర్వాహకులు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఈ సమావేశం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు,జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ ప్రవీణ్, డి.ఆర్.డి.ఓ నర్సింహులు,డిసిఓపద్మ, తదితరులు పాల్గొన్నారు.



నూతన విద్యావిధానాన్ని రద్దు చేయాలి

-మహబూబ్ నగర్ టౌన్ నూతన కమిటీ ఎన్నిక

మహబూబ్‌నగర్ : నూతన విద్యావిధానాన్ని రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ అన్నారు.మహబూబ్‌నగర్ సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ మహబూబ్‌నగర్ టౌన్ మహాసభలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2019 నుండి 23 వరకు దాదాపుగా 7200 కోట్ల రూపాయలు స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ బకాయిలు ఉన్నాయన్నారు. తక్షణమే అవి విడుదల చేయా లన్నారు. మెస్ కాస్మొటిక్ ఛార్జీలు కూడా విడుదల చేయా లన్నారు. విడుదల కనందు వలన చాలా మంది వార్డెన్లు విద్యార్థులకు భోజనం పెట్టడానికి ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి విద్యారంగంలో ఉన్న సమస్యను పరిష్కారం కోసం కృషి చేయాలని వారు అన్నారు. అనంతరం మహబూబ్ నగర్ టౌన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సాయి, కార్యదర్శిగా నందును ఎన్నుకున్నారు.15 మందినీ కమిటీ సభ్యులు గా ఎన్నుకున్నారు.



బీసీ కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం

నవతెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు, రాష్ట్ర బీసీ కార్పొరేషన చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్‌ను హైదరాబాద్ లో మహబూబ్నగర్ పట్టణ కాంగ్రెస్ ఓబీసీ విభాగం అధ్యక్షుడు బండి మల్లేష్ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా చైర్మన్‌ను శాలువాతో సత్క రించారు. రాబోయే రోజుల్లో ఓబీ సీలకు అన్ని విధాలుగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని చైర్మన్ తెలిపారు. మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి గెలుపు కోసం కష్టపడి పనిచేయాలని రాష్ట్ర చైర్మన్ సూచించినట్లు మల్లేష్ తెలిపారు..



జడ్పీ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లా పరిషత్ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి పై అవిశ్వాస తీర్మాన కాపీని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ కు ఇచ్చారు. శనివారం కలెక్టర్ ను కలిసిన అనంతరం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో జడ్పీ చైర్మన్‌గా ఎన్నికైన స్వర్ణ సుధాకర్ రెడ్డి పార్టీ నిర్ణయానికి విరుద్ధంగా కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని ఆయన తప్పు పట్టారు. అందుకే 14 మంది జడ్పీటీసీలున్న ఈ పరిషత్ లో 11 మంది సంతకాలతోకూడిన తీర్మాన కాపీని కలెక్టరుకు అందజేశామని వారు తెలిపారు.

హెచ్ఐవి -ఏఐడీఎస్ పై అవగాహనా సదస్సు



జడ్చర్ల : స్థానిక డా. బూర్గుల రామకృష్ణ రావు ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల లో తెలంగాణ రాష్ట్ర ఏఐడీఎస్ నియంత్రణ సంస్థ మరియు పాలమూరు విశ్వ విద్యాలయం సామాజిక సేవా పథకం సంయుక్త ఆధ్వర్యంలో హెచ్ఐవి -ఏఐడీఎస్ పై అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ సదస్సు కు ముఖ్య వక్త గా రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మాజీ డిప్యూటీ డైరెక్టర్ నరసింహస్వామి హాజర య్యారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. అప్పి య చిన్నమ్మ అధ్యక్షులు గా వ్యవ హరించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ యువత ఎయిడ్స్ పై అవగాహన పొంది జాగ్రత్తగా మసలుకోవాలని సూచి ంచారు. ముఖ్య వక్త మాట్లాడుతూ హెచ్ ఐవి అనేది మనుషులకు వచ్చే వ్యాధి అనుకోకుండా మనకు వచ్చే వ్యాధి అని గ్రహించి జాగ్రత్తగా ఉండాలన్నారు. భారతదేశం లో మొట్టమొదటి ఎయిడ్స్ కేస్ 1986 లో గుర్తించారని అప్పటి నుంచి అనేక మంది వ్యాధి బారిన పడుతున్నారన్నారు. మొదట ప్రతివ్యక్తి ఎయిడ్స్ గురించి తెలుసుకుని, తనను తాను, తన కుటుంబాన్ని, తన స్నేహితులను కాపాడితే అప్పుడు సమాజం ఎయిడ్స్ రహితంగా అయ్యే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం ప్రపం చంలో 3.7 కోట్లమంది ఎయిడ్స్ వ్యాధి బారిన పడ్డారన్నారు. భారతదేశంలో 23 లక్షల మంది ఉన్నారని తెలిపారు. ఇందులో ఎక్కువ శాతం 15 నుండి 29 సంవత్సరాల వయసు వారే ఉండటం గమనార్హం అన్నారు. వైరస్ ల సంఖ్య 1000 నుండి 1500 నమోదు అయినప్పుడే హెచ్ఐవి పాజిటివ్అని నిర్ధారిస్తారన్నారు.విద్యార్థి దశలో ఇటువంటి వాటిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మరొక అతిథి జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సమన్వయకర్త శ్రీశైలం మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో మహబూబ్ నగర్ జిల్లాలోనే అత్యధికంగా నెలకు వందకు పైగా కేస్ లు నమోదు అవుతున్నాయన్నారు. అందులో సుమారు 50 శాతం యువతే ఉన్నారన్నారు. జిల్లా బాలల హక్కుల సమన్వయకర్త బాలచందర్ మాట్లాడుతూ తల్లి ద్వారా బిడ్డకు ఎయిడ్స్ వ్యాప ంచడం చాలా వరకు తగ్గిందన్నాం. ఈ కార్యక్రమానికి వందన సమర్పణ డా. రమాదేవి సమర్పించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులుగా ఎన్‌సీసీ ప్రోగ్రాం అధికారులు డా. సదాశివయ్య, సుభాషిణి, డా. రమాదేవి, డా. నంద కిషోర్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు భార్గవిలత, అనిత, జగన్, బాలరాజు, విఠల్ మరియు 200 మంది ఎన్‌సీసీ వాలంటీర్లు పాల్గొన్నారు.

వర్షం పడేదాకా మొక్కలను కాపాడాలి: ఎంపీడీవో

నవతెలంగాణ -బాలానగర్

వర్షం పడేదాకా మొక్కలను కాపాడాలని ఎంపీడీవో శరత్ చంద్రబాబు అన్నారు. శనివారం బాలనగర్ మండల పరిధిలోని పెద్దాయపల్లి పలు గ్రామాలలో నర్సరీలను పరిశీలించారు. బాలానగర్ మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో నర్సరీలో పెరుగుతున్న మీ మొక్కలను వేడిమి తట్టుకునేందుకు పర్దాలు కప్పుతూ నీరు అందించాలన్నారు. మొక్కలకు ప్రతిరోజు తగినంత నీరు అందించాలని ఆయన సూచించారు. మొక్కలకు వేడిని తలగకుండా ఉండేందుకు పైన ప్లాస్టిక్ కవర్లను ఏర్పాటు చేయాలని సూచించారు నాటిన ప్రతి మొక్కను మనం కాపాడుకునే బాధ్యత మన అందరిదన్నారు. రోడ్ల ఇరుపక్కల నాటిన ప్రతి మొక్కను ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేసి మొక్కలను కాపాడుకోవాలని ఆయన అన్నారు. ఏప్రిల్. మే నెలలో ఎండలు ఎక్కువగా ఉన్నాయని జూన్ వరకు మనము కాపాడుకుంటే మనకే మంచిదని ఆయన కొనియాడారు పలు గ్రామాలలో నర్సరీలను పరిశీలించారు.


మొక్కలను పరిశీలిస్తున్న ఎంపీడీవో

ఎన్నికల సిబ్బందికి పకడ్బందీగా శిక్షణ నివ్వాలి



వనపర్తి : పార్లమెంటు ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి మాస్టర్ ట్రైనర్లు అన్ని అంశాలపై పకడ్బందీగా శిక్షణ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని ఎన్ ఐసీ మీటింగ్ హాల్లో ఎన్నికల మాస్టర్ ట్రైనర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాస్టర్ ట్రైనర్లు ఎన్నికల సంఘం జారీ చేసిన ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలను క్షుణ్ణంగా చదవి,ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఆయా అంశాలపై పకడ్బందీగా శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు.ఎన్నికల విధుల్లో ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా, జాగ్రత్తగా విధులు నిర్వహించేలా సిబ్బందికి శిక్షణ పూర్తి చేయాలని సూచించారు.ాఎన్నికల మార్గదర్శకాలను సిబ్బందికి శిక్షణలో సవివరంగా తెలియజేయాలని సూచించారు.పోలింగ్ అనంతరం ఫారంలను నింపడంపైనా చక్కటి శిక్షణ ఇవ్వాలని సూచించారు.శిక్షణ తరగతుల్లో సిబ్బందికి వచ్చే అనుమానాలను సైతం మాస్టర్ ట్రైనర్లు నివృత్తి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎం. నగేష్, మాస్టర్ ట్రైనర్లు, తదితరులు పాల్గొన్నారు.

జబ్బార్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే



వనపర్తి :ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతున్న సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం డి జబ్బార్‌ని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శనివారం నిమ్స్ ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. వనపర్తి జిల్లా కొల్లాపూర్ తాలూకా పానగల్ మండలం స్వస్థలం రేమద్దుల గ్రామానికి చెందిన జబ్బార్ సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శిగా సేవలందిస్తు న్నారు.గత కొంత కాలంగా జబ్బార్ ఊపిరితిత్తుల సమస్యతో హైద రాబాద్ భాగ్యనగరం నిమ్స్ ఆస్పత్రి పంజాగుట్ట లో చికిత్స పొందుతు న్నారు.ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శనివారం ఆస్పత్రికి చేరుకొని జబ్బర్‌ను పరామర్శించారు.ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. భయపడాల్సిన అవసరం లేదన్నారు.తను అండగా ఉంటానని భరోసా కల్పించారు.చికిత్స పొందుతున్న బాధితునికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి సూచించారు.

ఎయిర్టెల్ కార్యాలయం ప్రారంభం



నవతెలంగాణ - మదనాపురం

ఆత్మకూర్ మండల కేంద్రంలో నూతన ఎయిర్టెల్ కార్యాలయం ప్రారంభం అయినట్లు డిషస్ట్రిబ్యూటర్ ఆఫీసర్ మదనాపురం చిన్నయ్య తెలిపారు.మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిట శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై కార్యాలయాన్ని ప్రారంభించారన్నారు.ఈ సందర్భంగా చిన్నయ్య మాట్లాడారు. వినియోగదారులకు సేవలు అందించేందుకు సుముఖంగా ఉండాలనే ఉద్దేశంతో ఆత్మకూర్ మున్సిపల్ కేంద్రంలో ఎయిర్టెల్ సర్వీస్ ను ప్రారంభించామన్నారు.కస్టమర్లు వినియోగించుకోవాలని ఆయన కోరారు.కార్యక్రమంలో పీసీసీ కల్లు గీత డిపార్ట్మెంట్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పరమేష్,మాజీ అధ్యక్షులు రహమతుల్ల, జడ్పీఎం శ్రీకాంత్, జడ్పీఎస్ మీర్జాఅలీ, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్,నాయకులు లక్ష్మారెడ్డి,సాయి,రఘు,షంశీర్,నాగేష్, ఆయా గ్రామాల నాయకులు,యువకులు, పాల్గొన్నారు.

గుర్తు తెలియని వృద్ధుడు మృతి

నవతెలంగాణ - మదనాపురం



గుర్తు తెలియని రైలులో ప్రయాణిస్తూ జారీ పడవచ్చని, చనిపోయి ఘటన మదనాపురం మండలంలోని అజ్జకోలు గ్రామ సమీపంలో చోటు చేసుకున్నది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం రైలు పట్టాల దగ్గర లోతట్టు ప్రాంతంలో గుర్తు తెలియని 75 నుండి 80 సంవత్సరాల వృద్ధుడు మృతి చెందినట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ తెలిపారు. రైలులో ప్రయాణిస్తూ జారీ పడవచ్చని, చనిపోయి రెండు రోజులు కావచ్చని ఆయన సూచించారు. తెల్లటి పంచె, నస్యం రంగులోని నిలువుటి గీతల చొక్కా,టవాల్,ఎరుపు రంగు మొలతాడు ఉందన్నారు. మృతుడి దగ్గర ఎలాంటి ఆధారాలు లేవని గుర్తు చేశారు.వివరాలు తెలిసిన వారు గద్వాల రైల్వే పోలీస్ అధికారులకు 8309067184,8712658608 నంబర్లకు పోన్ ద్వారా తెలపాలని వెల్లడించారు.

మల్లురవి గెలుపే లక్ష్యం ; కాంగ్రెస్



నవతెలంగాణ - పెబ్బేర్

రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లురవి గెలుపే లక్ష్యంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని వనపర్తి నియోజకవర్గ స్థాయి బిఎల్ఏ.ల మీటింగ్ కు వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి పిలువు మేరకు పెబ్బేరు మండల అండ్ పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని బి.ఎల్.ఎ.లు మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగర్ కర్నూల్ కు బయలు దేరి వెళ్లారు.

లక్ష్మయ్య దంపతులకు ఘన సన్మానం



నవతెలంగాణ - ఆత్మకూరు

నీటిపారుదల శాఖలో 34 సంవత్సరాలుగా సేవలు అందించి శనివారం పదవి విరమణ చేసుకున్న లక్ష్మయ్యత దంపతులకు సన్మానం చేయడం జరిగింది. ఈఈ సందర్భంగా లక్ష్మయ్య దంపతులు సన్మానించి వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్ పరమేష్ ,ఎస్టిడి శ్రీనివాసులు, జంగం వెంకటేష్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ మధు ,తిరుపతయ్య గౌడ్, నీటిపారుదల శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రాములు మృతి తీరని లోటు..!



వనపర్తి : యూటీఎఫ్ సీనియర్ నాయకులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు యం.రాములు మృతి ఉపాధ్యాయ ఉద్యమంతో పాటు సామాజిక ఉద్యమాలకు తీరని లోటని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కే .జగ్గయ్య అన్నారు. శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందిన రాములు మృతదేహనికి ఆయనతోపాటు టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ రవి ప్రసాద్ గౌడ్, డి.కృష్ణయ్య,నాగేంద్రం పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.మృతుని కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు.ఆయన మృతి ప్రజా ఉద్యమాలకు, ప్రగతి శీలశక్తులకు తీరని లోటన్నారు. విద్యార్థి దశ నుంచి విప్లవ భావాలతో, సమర్థమైన ఉపాధ్యాయ వృత్తిలో ప్రశంసీయమైన పాత్ర వహించారనిరి,రిటైర్డ్ అయిన ప్రజా ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్నారని అన్నారు. ఆయన సేవలను కొనియాడుతు ఆయన నమ్మిన సిద్ధాంతాన్ని ఆచరణలో అమలు చేసినప్పుడే నిజమైన నివాళ్ళని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు బి.వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్,తిమ్మప్ప, లక్ష్మణ్ గౌడ్,హనుమంతు, రామన్ గౌడ్ ,బి నరేందర్, అరుణ, బి శ్రీనివాసులు,మురళి,భగవంతు, బక్కన్న తో పాటు డిటిఎఫ్ నాయకులు ఏసోఫ్,బి. శ్రీనివాసులు,స్వామి ప్రముఖ కవి జనజ్వాల, ఎంఈఓ లు శ్రీనివాస్ గౌడ్,లక్ష్మణ్ నాయక్ తదితరులు నివాళులర్పించారు

వరి కొనుగోలు కేంద్రాల్లో ఎన్నికల ప్రవర్తనా నియమాలు పాటించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నవ తెలంగాణ - వనపర్తి

రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో(పీపీసీ) ఎన్నికల ప్రవర్తనా నియామావళి కచ్చితంగా అమలు చేయాలని, ఎటువంటి రాజకీయ సంబంధిత ఫ్లెక్సీలు, ఫొటోలు కేంద్రాల్లో కనిపించకూడదని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. నియమావళికి విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణి హాల్లో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల(పీపీసీ) ఇంఛార్జులకు, వ్యవసాయ శాఖ అధికారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని వారి సొంత ఊర్లోనే సౌకర్యంగా కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయడమే ఈ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ముఖ్య ఉద్దేశమని చెప్పారు. రబీ సీజన్ లో జిల్లావ్యాప్తంగా మొత్తం 2 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా వరి ధాన్యం వస్తుందని అంచాన వేసినట్లు, అందుకు తగ్గట్టుగా కొనుగోలు కోసం 244 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభం చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని వరి ధాన్యం కొనుగోలు



కేంద్రాలను పూర్తి మౌలిక సదుపాయాలతో ఏప్రిల్ పదో తేదీ లోపు ప్రారంభించాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా టోకెన్ పద్ధతిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తెచ్చే విధంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ధాన్యం అమ్ముకోవడంలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని మౌలిక సదుపాయాలతో సకాలంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని సూచించారు. ధాన్యం బరువు కొలిచే యంత్రాలు, గోనె సంచులు, టార్పాలిన్లు, రైతులకు చలువ నీడ ఏర్పాట్లు, తాగునీరు, తేమ కొలిచే యంత్రాలు వంటి అన్ని సదుపాయాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతుల నుంచి ధాన్యం సేకరణ అనంతరం ఏ మిల్లుకు ట్రాన్స్ పోర్టు చేయాలనే అంశంపై అధికారులు ముందుగానే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన అనంతరం ట్యాబ్ ఎంట్రీ సహా ఇతర ప్రక్రియలు వేగంగా పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. వరి కొనుగోలు కేంద్రాల వద్ద ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నియమావళికి విరుద్ధంగా రాజకీయ పార్టీలకు సంబంధించిన ఫొటోలు, ఫ్లెక్సీలు కేంద్రాల వద్ద కనిపిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తప్పనిసరిగా కనీస మద్దతు ధరకు సంబంధించిన వివరాలతో కూడిన ఫ్లెక్సీని అతికించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఎం. నగేష్, జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రెడ్డి, మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, సివిల్ సప్లై అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంఛార్జులు, ఐకేసీ, పీఏసీఎస్, మెప్మా సభ్యులు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

విప్లవ కెరటం ఎం రాములు

- ఆదర్శ కమ్యూనిస్టు నేత ఎం.రాములు
- ఆశయాలను కొనసాగించడమే ఘనమైన నివాళి
- కమ్యూనిస్టు నాయకులు,ఉపాధ్యాములు



నవతెలంగాణ - వనపర్తి

ప్రజా సమస్యలపై భూస్వాములు పెత్తందారులకు ఎదురొడ్డి నిలబడడమే కాకుండా ప్రజలను నిత్యం చైతన్యం చేస్తూ విప్లవ కెరటంగా ఉద్యమాలకు ఊపిరి పోసిన నాయకుడు, సమాజ సేవకుడు కామ్రేడ్ యం రాములు అని కమ్యూనిస్టు నాయకులు ఉపాధ్యాయులు రాములు సేవలను కొనియాడారు. కొల్లాపూర్ నియోజక వర్గం వీపునగండ్ల మండలం బొల్లారం గ్రామానికి చెందిన కమ్యూనిస్టు నాయకుడు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు కామ్రేడ్ యం రాములు అనారోగ్య సమస్యలతో హైదరాబాదులో చికిత్స పొందుతూ శుక్రవారం కన్నుమూశారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని రామాలయం వెనుక ఉన్న ఆయన ఇంటిదగ్గర సిపిఎం రాష్ట్ర, జిల్లా నాయకులు, ఉపాధ్యాయులు, ప్రజా సంఘాల నాయకులు, వైద్యులు, సామాజిక కార్యకర్తలు, బొల్లారం సీపీఐ(ఎం) నాయకులతోపాటు గ్రామస్తులు బంధువులు తదితరులు శనివారం రాములు భౌతిక





కాయానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇంటి దగ్గర సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు అధ్యక్షతన సభ జరిగింది.ఎం. రాములు,రాంరెడ్డి,సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్, ఉమ్మడి జిల్లా నాయకులు ఏ రాములు, వెంకట్, ఉపాధ్యాయులు, సహచరులు రాములతో ఉన్న అనుబంధాన్ని, ఆయన పోరాట స్ఫూర్తిని గుర్తు చేసుకున్నారు. లిఎం.రాములు భౌతిక కాయం పై ఎర్ర బట్టపై పెట్టి సిపిఎం జెండా కప్పి ఘనంగా నివాళులర్పించారులి .కొల్లాపూర్ నియోజకవర్గంలో కమ్యూనిస్టు పార్టీ బలంగా బలపడడానికి బొల్లారం గ్రామం నుంచి ఎందరో నాయకులు సమిష్టిగా, ఐక్య ఉద్యమాలతో భూస్వాములు పెత్తందారులకు వ్యతిరేకంగా ఎన్నో ఉద్యమాలు నిర్మించాలని గుర్తు చేశారు. విద్యార్థి దశ నుంచే ప్రజా సమస్యల పట్ల అవగాహన కల్పించుకుంటూ ఉద్యమాలకు ఊపిరి పోసారని చెప్పారు. 1980- 90 దశకంలో చేపట్టిన ప్రజా ఉద్యమాలను, ప్రాణాలను లెక్కచేయకుండా ప్రజా సమస్యలపై ముందుండి ఉద్యమాలను నడిపించారన్నారు.

ఆనాటి పోరాట స్ఫూర్తితోనే వీపనగండ్ల పాన్గల్ కొల్లాపూర్ మండలాల పరిధిలోని కొన్ని గ్రామాలు ఏక మొత్తంగా కమ్యూనిస్టు కార్య కర్తలుగా తయారయ్యాయని, ఆ ఉద్యమాలకు రాములు ఎంతో శ్రమించారని గుర్తు చేశారు. ఒక దశలో పెత్తం దారులు, భూస్వాములు జరిపిన దాడుల్లో ఉత్పాధ్యాయ వృత్తిని కూడా కాదన్నారు. మార్గదర్శకం చేసేవారని, తోటి కమ్యూనిస్టులు సహచరులకు ఎందరో కార్యకర్తలు తయారు కావడానికి బోధన చేశారన్నారు. అలాంటి గొప్ప ఆశయం కలిగిన, కమ్యూనిస్టు సిద్ధాంత వాదిగా జీవితకాలం ప్రజాసేవకే పరితపించిన నాయకుడని గుర్తు చేశారు. ప్రజా ఉద్యమాలను ఓపక్క నిర్మిస్తూనే, ఉన్నతమైన ఉపాధ్యాయ వృత్తిలోకి వెళ్లారని, ఉపాధ్యాయ వృత్తిలోనూ ఉన్నతంగా వ్యవహరిస్తూ ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సామాజిక స్పృహ వంటి అంశాలపై మార్గ నిర్దేశకం చేశారని గుర్తు చేశారు. ఎన్ని ఒత్తిళ్ల ఉన్నా, గ్రామ సమస్యల పైన కార్యకర్తల పైన నాయకుల పైన ఎనలేని శ్రద్ధను కనపరిచేవారని, వారి బాగోగులతో పాటు సామాజిక అంశాలపై ఎప్పటికప్పుడు చైతన్యం చేసే వారన్నారు. విద్యార్థులకు విద్యావ్యవస్థలో ఉండే లోపాలు, తీసుకోవాల్సిన పోరాట రూపాలను ఆయన మార్గదర్శకునిగా విద్యార్థులను సామాజిక అంశాలపై గల మెత్తీలా చేసేవారని తెలిపారు. నిరుపేద కుటుంబంలో జన్మించినా మంచి కమ్యూనిస్టు నేతగా జీవితకాలం తన ఆశయాల సాధన కోసం పాటుపడ్డారని గుర్తు చేశారు. ఎప్పుడూ కుటుంబ సభ్యుల పట్ల కూడా అశ్రద్ధ చూపలేదని, ఇంటి సమస్యలు ఎన్ని ఉన్నా ప్రజా ఉద్యమాలపై నిరంతరం ఆలోచిస్తూ చర్చలతో సమన్వయం చేస్తూ సమస్యల పరిష్కారానికి మార్గాలను అన్వేషించే వారిని చెప్పారు. కొల్లాపూర్ నియోజక వర్గంలో పార్టీ అసెంబ్లీ స్థానానికి పోటీ చేసే స్థాయికి ఎదగడానికి ఇలాంటి నాయకులు ఎందరో కారణమయ్యారని అందులో రాములు భాగస్వాములు కావడం చాలా సంతోషించదగ్గ



విషయమని గుర్తు చేశారు.అనం తరం రాములు ఇంటి దగ్గర నుంచి జిల్లా కేంద్రంలోని స్మశాన వాటిక వరకు కమ్యూనిస్టు నాయకులు, ఉపాధ్యా యులు, విద్యార్థులు బంధువులు సానుభూతి పరులు రామాలయం దగ్గర నుంచి బైక్‌ర్యాలీ నిర్వహించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈఅంతిమయాత్రలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, నాయకులు డీ కుర్మయ్య, బొల్లారం కృష్ణయ్య, డినాగిరెడ్డి, డాక్టర్ మురళీధర్, అబ్దుల్లా ఖాన్, ఎస్ నారాయణ, వెంకటరమణ, రాందాస్, రవి ప్రసాద్ గౌడ్, భాస్కర్ రెడ్డి, జన జ్వాల రాధాకృష్ణ, ఏ వెంకటస్వామి, డిబాల్ రెడ్డి, డి కృష్ణయ్య పాల్గొన్నారు.

హోం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పకడ్బందీగా నిర్వహించాలి : కలెక్టర్



నవతెలంగాణ - వనపర్తి

హోమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పకడ్బందీగా అమలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. శనివారం సాయంత్రం హెూమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ విధి విధానాల పై రాష్ట్ర ప్రధాన ఎలక్టరోల్ అధికారి వికాస్ రాజ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లా ఎన్నికల అధికారులకు అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అర్హత ఉన్న ఓటర్లకు హెూమ్ ఓటింగ్ వినియోగించుకునేందుకు ఇప్పటికే ఫారం 12 డి ఇవ్వడం జరిగిందని హెూమ్ ఓటింగ్ అవకాశం ఉపయోగించుకునే వారు పూరించిన ఫారం ఎంతమంది ఇచ్చారో నివేదిక ఇవ్వాల్సిందిగా ఆర్డీవో ను ఆదేశించారు. మే, 3 నుండి 8వ తేదీ వరకు హెూమ్ ఓటింగ్ నిర్వహించాల్సి ఉంటుంది. పోలింగ్ నిర్వహణలో పాల్గొనే సిబ్బంది ప్రతి ఒక్కరూ పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే విధంగా ఫారం 12 ఇచ్చి అన్ని వివరాలు పూరించి సకాలంలో తిరిగి తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వచ్చిన ఫారాలను ఆన్లైన్ లో అప్లోడ్ చేసి సంబంధిత రిటర్నింగ్ అధికారి నుండి పోస్టల్ బ్యాలెట్ పొందేవిధంగా చూడాలని తెలిపారు. ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు సి విజిల్ యాప్ పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అదేవిధంగా వచ్చిన ఫిర్యాదులను వంద నిమిషాల్లో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, ఆర్డీవో పద్మావతి, నోడల్ అధికారులు, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారంతోనే లే-అవుట్లు ఆమోదం



నవతెలంగాణ - వనపర్తి

ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 105 అనుసరించి అన్ని నిబంధనలు పాటిస్తేనే లే అవుట్ లు ఆమోదం పొందుతాయని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ అన్నారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి లే-అవుట్ కమిటీ సమావేశం నిర్వహించారు. టి ఎస్ బి పి ఏ ఎస్ ఎస్ ద్వారా మొత్తం 6 దరఖాస్తులు రాగా వాటిని కమిటీ ద్వారా క్షుణ్ణంగా పరిశీలించారు. అన్ని నిబంధనలకు లోబడి ఉన్న లే అవుట్లను ఆమోదించి నిబంధనల అనుసారం లేని వాటిని కమిటీ ద్వారా అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ తిరిగి పంపించారు. రోడ్లు, భవనాల శాఖ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, విద్యుత్తు, రెవెన్యూ అధికారులతో కూడిన కమిటీలో నిబంధనల ప్రకారం ఎలాంటి సౌకర్యాలు లే అవుట్లో ఉన్నాయో పరిశీలించటం జరిగింది. నిబంధనల ప్రకారం అంతర రోడ్లు, గ్రీనరి, మొక్కలు, ఎవెన్యూ ప్లాంటేషన్, ఓవర్ హెడ్ ట్యాంకులు, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్, డ్రైన్ , సెప్టిక్ ట్యాంక్ , మాస్టర్ ప్లాన్, అప్రోచ్ రోడ్డు తదితర మొత్తం 18 రకాల సౌకర్యాలు అందుబాటులో ఉన్నయో లేవో పరిశీలించి కమిటీ నిర్ణయాలు తీసుకుందని తెలిపారు. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ ఈ.ఈ మల్లయ్య, రోడ్లు భవనాలు శాఖ ఈ .ఈ దేశ్యానాయక్, ఇరిగేషన్ శాఖ నుండి మధుసూధన్, విద్యుత్ శాఖ నుండి వేణు, టౌన్ ప్లానింగ్ అధికారి బి. వరప్రసాద్, కొత్తకోట తహశీల్దార్ బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య నివారణకు చర్యలు

వనపర్తి;మున్సిపాలిటీలలో తాగు నీటి సమస్య రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ అధికారులను ఆదేశించారు.వేసవి కాలంలో తాగు నీటి సమస్యలు రాకు ండా చూసేందుకు గ్రామాల్లో ఉన్న సమస్యల పై శనివారం మధ్యాహ్నం ఎస్. ఐ.సి. హాల్ నుండి మండల అభివృద్ధి అధికారులు, మిషన్ భగీరథ ఎ. ఈ లు, పంచా యతీ సెక్రటరీలతో వెబ్ ఎక్స్ సమావేశం నిర్వహించారు. క్షేత్రస్థా యిలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చేతి పంపులు మరమ్మతులు చేయించాలని, బోర్లు సైతం పంప్ సెట్లు ఏమైనా మరమ్మతులు చేయించాల్సి ఉంటే వెంటనే చేయించాలని సూచించారు.మిషన్ భగీరథ నీరు వృధా కాకు టండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పబ్లిక్ నల్లాలు ఎక్కడైనా లేకుంటే వెంటనే బిగించా లని, ఇళ్లలో నల్లాలు లేకుండా ఉంటే చర్యలు తీసుకోవాలని పంచాయతీ సెక్రెటరీలను ఆదేశించారు.ప్రతి ఇంటికి సమానంగా నీరు అందేవిధంగా చూడాలని మిషన్ భగీరథ నీటి సమస్య ఉంటే చేతి పంపులు బోర్ల ద్వారా తాగు నీరు అందించే విధంగా చూడాలని అదేశించారు.తాగు నీటి సమస్యలు ఉంటే యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిషన్ భగీరథ ఈ. ఈ మేఘా రెడ్డి, జడ్పి అడిషనల్ సి. ఈ. ఒ రామ మహేశ్వర రావు, ఎడిషన్ డి.ఆర్.డి. ఓ నాగేంద్ర, డి. ఎల్.పి. ఒ. ఒ రఘునాథ్ రెడ్డి, వెబ్ ఎక్స్ ద్వారా ఎంపీడీవో లు, పంచాయతీ సెక్రటరీ లు, మిషన్ భగీరథ ఏ. ఈ లు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

- జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ నగేష్
- స్వీప్ యాక్టివిటీస్ పై విద్యార్థినులను అవగాహన

నవతెలంగాణ - వనపర్తి

యువతి యువకులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ నాగేష్ సూచించారు. వనపర్తి జిల్లాలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ మహిళ డిగ్రీ గురుకుల కళాశాల నందు పార్లమెంటు ఎన్నికల సందర్భంగా యువతులకు స్వీప్ యాక్టివిటీస్ పై అవగాహన కార్యక్ర మాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని భారత రాజ్యాంగం 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికి ఓటు హక్కు కల్పించిందన్నారు. దానితోపాటు ప్రతి కుటుంబం,ప్రతి గ్రామం ఓటు హక్కు ప్రాము ఖ్యత గురించి తెలుసుకొని సరైన నాయకున్ని ఎంచుకునే బాధ్యత ప్రతి ఒక్కరు పైన ఉందన్న విషయాన్ని అందరికి తెలియజేయాలి. అదేవిధంగా గ్రామాలలో ఓటింగ్ శాతం కొంత మెరుగగా ఉన్నప్పటికీ పట్టణ ప్రాంతాల్లో ఇంకా మెరుగు పడవలసిన అవసరం ఎంతైనా ఉందని దానికి తోడు నేటి యువత కొత్తగా ఓటు వేస్తున్న వారు ఈవీ ఎంలలో జాగ్రత్తగా ఓటు వేయాలన్నారు. అదేవిధంగా సరైన నాయకున్ని ఎన్నుకోవడానికి మనం తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకున్నప్పుడు మాత్రమే మనం ఏదైతే కోరుకుంటున్నామో అలాంటి సమాజం ఏర్పడడానికి అవకాశం ఉంటుందన్నారు. కాబట్టి విద్యావంతులైన వాళ్ళు ఇంకా ఎవరైనా ఓటు నమోదు చేసుకోకపోతే బిఎల్ఓ ల ద్వారా ఓటు నమోదు చేసుకొని తమ ఓటు హక్కును కూడా చెక్ చేసుకుని దానితోపాటు ఎవరైనా ఓట్లు సందర్భంగా ప్రలోభలకు గురి చేస్తున్నట్లు వస్తే మీ దృష్టికి వస్తే సి విజిల్, మరియు టోల్ ఫ్రీ నెంబర్ 1950 కి గ్రీవెన్స్ ద్వారా కూడా ఫిర్యాదు చేయాలన్నారు. అదేవిధంగా భారత ఎన్నికల వ్యవస్థలో ఓటు అనేది ఒక ప్రధానమైన అంశం కాబట్టి దీనిపైన అందరు అవగాహన కలిగి ఉండి నవసమాజ నిర్మాణం ఏర్పడాలి అంటే తప్పనిసరిగా మే 13 వ తారీకు ఓటు ప్రక్రియలో భాగస్వాములు కావాలన్నారు. సాంస్కృతిక కళాబృందం వారిచే ఓటు హక్కు ప్రాముఖ్యతపై పాటలు పాడారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో సీఎం రామ మహేశ్వర్ రెడ్డి , డీసీపీఓ ఎం రాంబాబు, డిహెచ్ డబ్ల్యు కోఆర్డినేటర్ భాస్కర్, కళాశాల ప్రిన్సిపాల్ అరుణ, విద్యార్థులు, సాంస్కృతిక కళాబృందం వారు పాల్గొన్నారు.





కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు తగ్గకుండా చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు అంజనేయులు డిమాండ్ చేశారు. అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం శనివారం పట్టణంలోని కార్మిక శాఖ అధికారులకు వినతిపత్రం మొదలు చేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ 73 షెడ్యూల్ ప్రకారం అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ఐదు సంవత్సరాలకు ఒకసారి వేతనాలు సవరించాల్సి ఉన్నప్పటికీ గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సవరణ చేసినప్పటికీ పదేళ్లకు ముందు చేయాల్సిన సవరణ ఇప్పుడు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రాష్ట్రంలో అసంఘటిత రంగంలో పనిచేస్తున్నవారు దాదాపు కోటి 20లక్షల మంది కార్మికులు ఉన్నారని వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఏకో పార్క్ సందర్శన



నవ తెలంగాణ- కొల్లాపూర్

కొల్లాపూర్‌లోని జిల్లా పరిషత్ మాడల్ విద్యార్థులు శనివారం ఫారెస్ట్ అధికారుల సహకారంతో ఏకో పార్కును సందర్శించారు. సేవ్ ఫారెస్ట్స్ సేవ్ నేషన్ పేరుతో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా కొల్లాపూర్ ఫారెస్ట్ అధికారులు, ప్రధానోపాధ్యాయులు ఎండీ.మొహమ్మద్ అడవుల గురించి జంతువుల జీవన శైలిని అడవి వృక్షాల వల్ల లాభాలను బోధించారు. జంతువులకు ఏర్పాటు చేసిన నీటి కులలను గోడలపైన వేసిన జంతువుల బొమ్మలను వీక్షిస్తూ విద్యార్థులు ఆహ్లాదంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేసవిలో చల్లని మజ్జిగ సేద తీరుస్తుంది

- యువ నాయకులు సందీప్ కుమార్



నవతెలంగాణ - ఊరుకొండ

ఎండాకాలంలో ఎండలు భగభగ మండుతున్న తరుణంలో ప్రజల దాహం తీర్చాలనే సదుద్దేశంతో ఎంజేఅర్ యువసేన ఆధ్వర్యంలో చలివేంద్రం, ప్రతి శనివారం చల్లని మజ్జిగ ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎంజేఅర్ యువసేన యువ నాయకులు సందీప్ కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మండల ప్రజలకు, ప్రయాణికులకు, బాటసారులకు చల్లని మజ్జిగ, తాగునీరు అందించి ముచ్చర్ల జనార్దన్ రెడ్డి ప్రజల దాహం తీర్చి సేద తీరుస్తున్నారన్నారు. ప్రజలందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో ఎంజేఆర్ యువజన సభ్యులు లక్ష్మయ్య, నయుమ్, రాజు, అంజనేయులు, వివిధ గ్రామాల ప్రజలు, ప్రయాణికులు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ- కోడేరు

కోడేరు మండల కేంద్రానికి చెందిన ఎంకమ్మ కుమారుడు వట్టెల శివ అకాల మరణం చెందాడు. దీంతో ఆయన కుమార్తె కుమారుడు అనాథలు అయ్యా రు. విషయం తెలుసుకున్న ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ మందు మల్లయ్య బాధిత కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

టెట్ నుంచి మినహాయించాలి : డీటీఎఫ్



నవతెలంగాణ - ఉప్పునుంతల

విద్యాహక్కు చట్టం-2009 అమలు కంటే ముందు ఉపాధ్యాయులుగా నియామకమైన వారికి ప్రమోషన్లలో టెట్‌తో సంబంధం లేకుండా ప్రమోషన్స్ ఇవ్వాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి జక్క రామస్వామి డిమాండ్ చేశారు. శనివారం మండల కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం-2009 ఏప్రిల్ ఒకటి 2010 నుండి అమల్లోకి వచ్చింది. కాబట్టి 2010 కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ అర్హత నుంచి మినహాయించి పదోన్నతులు కల్పించాలన్నారు. గత పదేళ్ల కాలంలో విద్యారంగాన్ని ప్రభుత్వం పట్టించుకోక విద్యారంగమంతా అస్తవ్యస్తంగా సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. కావున ఇప్పుడున్న ప్రభుత్వం విద్యారంగాన్ని పట్టించుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎలక్షన్ కమిషన్ పర్మిషన్‌తో ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన డీఏలను వెంటనే విడుదల చేయాలన్నారు. నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వం విద్యారంగం పైన, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం దృష్టి పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే విద్యాశాఖ అధికారులు టెట్‌కు సంబంధించిన విషయాలను క్లియర్ చేయాలన్నారు. ఉపాధ్యాయులను అయోమయ పరిస్థితికి గురికాకుండా చూడాల్సిన బాధ్యత విద్యాశాఖ అధికారులదేనన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి జానకిరామ్, బీపీ రత్నప్రసాద్, వెంకటయ్య, విజయ్, హజారుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన మాజీ మంత్రి



నవతెలంగాణ -కల్వకుర్తి

కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. మొన్నటి వరకు బీజేపీలో కొనసాగిన చిత్రంజందాస్ రెండు రోజుల క్రితం ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఆయన ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో జడ్చర్ల నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత స్తబ్దంగా ఉన్న ఆయన స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల కోరిక మేరకు పార్టీలో చేరేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలోనే ఎమ్మెల్యే కసిరెడ్డితో పాటు పలువురు ముఖ్య నాయకులు రేవంత్ రెడ్డిని కలిసి కల్వకుర్తి నియోజకవర్గంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులను చర్చించారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన వారిలో ఎంపీ అభ్యర్థి మల్లురవి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, ముఖ్య నాయకులు ఉన్నారు.

అందని ద్రాక్షగా 'ఉపాధి హామీ'

- కనీస సౌకర్యాలు కల్పించాలి
- ప్రతి కుటుంబానికి వందరోజులు పని ఇవ్వాలి



నవతెలంగాణ- బిజినేపల్లి

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా గ్రామీణ కూలీ కుటుంబాలన్నిటికీ వంద రోజుల పని కల్పించాలనే ఉద్దేశంతో ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం 2006 సంవత్సరంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రారంభించింది. ఆనాటి నుండి నేటి వరకు ఉపాధి హామీ పథకం అమలు చేస్తూనే ఉంటుంది. ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం ఆడామగా తేడా లేకుండా సమాన వేతనం చెల్లించే విధంగా రైతులు వ్యవసాయ కూలీలకు అన్ని కాలాలలో పని దొరకకపోగా వారి ఉపాధి కోల్పోవడం జరుగుతుంది. ఆనాటి ప్రభుత్వం ఆలోచించి ఈ పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకంలో ప్రతి కుటుంబానికి వందరోజుల పని కల్పించాలని ఉద్దేశంతో ప్రారంభించి నేడు ఎస్సీ, ఎస్టీ కూలీల భూములు సాగు చేసే విధంగా బీడు ఉన్న భూములను వ్యవసాయ యోగ్యతకు అనుకూలంగా భూమిని సాగు చేసే విధంగా ఈ పథకం చేస్తుంది. ఎస్సీ, ఎస్టీ కూలీలకు ఉపాధి కల్పిస్తూ నేడు ఈ పథకం పనిచేస్తుందని ప్రజలు తెలియజేస్తున్నారు. ఈ పథకం ద్వారా పనిచేస్తున్న కూలీలకు పని కల్పిస్తూ పనికి తగ్గ వేతనం ఇవ్వాలని ప్రతి రోజు కనీసం 8గంటలు పనిచేస్తే వారికి చేసిన పనికి తగ్గట్లు కూలి వస్తుంది, అందులో భాగంగానే గ్రామంలో ఉండేటటువంటి కూలీలు వలసలు పోకుండా ఊర్లో ఉంటూ తమ పిల్లలను తమ తల్లిదండ్రులను చూసుకుంటూ జీవనం సాగించే విధంగా ఈ పథకం తోడ్పడుతుంది. కానీ నేడు ఇలాంటి పనులు ఏమి జరగటం లేదని ప్రజలు వాపోతున్నారు. ఉపాధి హామీ పనులు జరిగే చోట వేసవికాలంలో నీడను ఏర్పాటు చేయాలి. అదేవిధంగా నీటి వసతిని కూడా కల్పించాలి. కానీ నేడు ఇవి ఏమి ఉండటలేదని కూలీలు వాపోతున్నారు. మేము ఇంటి నుండి తీసుకొని పోయే నీళ్ల మాత్రమే తాగుతున్నామని తెలిపారు. అదేవిధంగా పనిచేసే దగ్గర కూలీలకు ఏవైనా ప్రమాదాలు జరిగితే వాటికోసం ప్రథమ చికిత్స బాక్స్ ఉండాలి. కానీ ఇప్పుడు అలాంటి ప్రథమ చికిత్సకు అవసరమైన వస్తువులు ఏమీ లేవు ఏమైనా ప్రమాదం సంభవిస్తే గవర్నమెంట్ ఆస్పత్రులకు వెళ్లాల్సిన అవసరం ఉంది. ఇది కేవలం పేపర్ల మాత్రమే ఉంటుందని ఇది ఎక్కడ ఏ ప్రదేశంలో కనిపించవు. కావున కూలీలు ఎండలు ఎక్కువగా ఉన్నందున మాకు నీడ సౌకర్యం నీళ్ల సౌకర్యం ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు. మేము చేసిన పనికి తగ్గట్ల కూలి రావడంలేదని ఇంత పని చేస్తే మాకు సరిపడే కూలి వస్తుందని ఏ అధికారి చెప్పడం లేదు మేము పనిచేసిన వారానికి ఒకసారి వచ్చి కొలతలు తీసుకుని పోవడం జరుగుతుంది. తప్ప చేసిన పనికి ఎంత కూలి అని మాకు వివరించడం లేదు. కూలీ తక్కువ వస్తే ఎందుకు ఇలా వచ్చిందని అధికారిని అడిగితే మీరు చేసినంత వస్తుందని చెబుతున్నారు. తప్ప సరియైన కూలి వచ్చే విధంగా కొలతలు వేయడం లేదని కూలీలు వాపోతున్నారు. ఉపాధి హామీ పథకం ప్రారంభం నాటి నుండి నేటి వరకు రైతులకు గాని కూలీల గాని ఎలాంటి ఉపయోగపడే పనులు కల్పించడం లేదని, శాశ్వతమైన పనులు చేపట్టిన దాఖలాలు లేవని రైతులు అదే విధంగా కూలీలు తెలిపారు. ఈ పథకంలో ముఖ్య ఉద్దేశం బీడు పడ్డ పొలాలను బాగు చేసి రైతులకు అందించే విధంగా ఇందిరా జలప్రభ వంటి పథకాన్ని అమలు చేసి బీడు భూములను వ్యవసాయ భూములుగా మార్చిన సందర్భాలు అతి తక్కువగా ఉన్నాయని, అదేవిధంగా రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటి వాతావరణంలోని మార్పును అదేవిధంగా వర్షాలు పడటానికి చెట్లను నాటే కార్యక్రమం చేపట్టి నాటి నేటి వరకు ఈ చెట్లు ఎక్కడ కనిపించడం లేదు. ఇది కేవలం లెక్కలకు మాత్రమే లక్షల మొక్కలు నాటినామని చెబుతున్న అధికారులు నిజంగా ఫీల్డ్‌లోకి వెళ్తే ఇవి ఎక్కడ కనిపించవు. దాదాపుగా రోడ్డుకు ఇరువైపున నాటే మొక్కలు నీళ్లు లేక ఎండిపోతున్నావే తప్ప పచ్చదనం ఎక్కడ కనిపించదు. కానీ ఈ చెట్లు నాటడం వలన ప్రభుత్వ ధనం వృధా అయ్యిందే తప్ప మేలు జరిగినట్లు ఎక్కడ కనిపించవు. కాబట్టి ఇలాంటి పేదలకు ఉపయోగపడే పథకాన్ని దుర్వినియోగం కాకుండా కూలీలకు, రైతులకు ఉపయోగపడే విధంగా ఉండాలని, అదేవిధంగా వేసవిలో ఎండలు ఎక్కువగా ఉన్నందున నీడను ఏర్పాటు చేయాలని అధికారులను కోరుతున్నారు.



ఇప్పటి వరకు జాబ్ కార్డు లేదు..



ఇప్పటివరకు నాకు జాబ్ కార్డు లేదు. అడిగితే ఇప్పుడు, అప్పుడు ఇస్తామని చెప్పడమే కానీ నేటికీ జాబ్ కార్డు ఇవ్వలేదు. నేను 20 రోజులుగా పని చేస్తున్నా నేటికీ డబ్బులు రాలేదు. మాతో పాటు పనిచేస్తే చాలా మందికి డబ్బులు రాలేదు. అదేవిధంగా పని చేసే చోట నీడ సౌకర్యం లేదు. మాకు ఎండలు అధికంగా ఉన్నాయి. వడదెబ్బ బారిన పడకుండా నీడ సౌకర్యం కల్పించాలి. మాకు వారం వారం డబ్బులు వచ్చే విధంగా చూడాలి.

- లేట్ల గౌరమ్మ, ఉపాధి కూలీ, గుడ్ల నర్వ

ప్రస్తుతం 1648 మంది కూలీలు పనిచేస్తున్నారు..

ఈ మండలంలోని 35 గ్రామపంచాయతీలో ప్రస్తుతం 1648 మంది కూలీలు పనిచేస్తున్నారని ఏపీఓ మల్లికార్జున్ తెలిపారు. ఇప్పుడు చేసే పనులు చెరువులోని నల్ల మట్టిని తీసి కట్టకు వేసే పని భూమి చదును చేసే పని కంప చెట్లను తొలగించే ఫీడర్ ఛానల్ పనులు చేపడుతున్నామని, అదేవిధంగా కూలీలకు సగటున 190 రూపాయల కూలీ వస్తుందని ఆయన తెలిపారు.

- మల్లికార్జున్, ఏపీఓ బిజినపల్లి

పోస్టల్ బ్యాలెట్ వినియోగంపై అధికారులు సన్నద్ధం

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్



నవతెలంగాణ- కందనూలు

పార్లమెంటు ఎన్నికలలో పోస్టల్ బ్యాలెట్ విని యోగం తదితర అంశాలపై ఎన్నికల రిటర్నింగ్ అధి కారులు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సూచించారు. శనివారం కలెక్టర్లు, ఆయా నియోజకవర్గాల రిటర్నిం గ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో నాగర్‌కర్నూల్ కలె క్టరేట్ సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి.ఉదయ్ కుమార్, అదనపు కలెక్టర్‌లు కుమార్ దీపక్, సీతారా మారావు, జిల్లా ఎన్నికల అధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో ఎన్నిక ల రిటర్నింగ్ అధికారి పి.ఉదయ్‌కుమార్ మాట్లాడు తూ లోక్‌సభ ఎన్నికలు-2024 నిర్వహణలో భాగం గా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను అత్యంత పకడ్బందీ గా నిర్వహించాలని నాగర్‌కర్నూలు జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశిం చారు. శనివారం జిల్లా అధికారుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల నిర్వహణలో విధులు నిర్వహిస్తున్న వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఫారం-12 ని వినియోగించుకోవాలన్నారు. ఇందుకు సీఈఓ కార్యాలయపు వెబ్‌సైట్‌లో ఉన్న పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించిన వివరాలను ఎన్ఐసీ ద్వారా పొందు పరిచి పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకోవాలన్నా రు. ఈ క్రమంలో ప్రతి జిల్లా అధికారి తమ కార్యాల య సిబ్బందితో సహా తమ వివరాలను పొందు పరి చే బాధ్యత కార్యాలయ అధికారి, నోడల్ అధికారిదేన ని కలెక్టర్ స్పష్టం చేసారు. పోస్టల్ బ్యాలెట్ విషయం లో ఎన్నికల రోజున విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి, ఈ ప్రక్రియలో పాల్గొనే పోలింగ్ సిబ్బంది కి, పోలీస్ సిబ్బందికి, సర్వీస్ ఓటర్లకు ఫారం-12 అందించి దరఖాస్తు చేసుకున్న ఓటర్లకు ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఓటింగ్ వేసేవిధంగా ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. ఫెసిలిటేషన్ సెంటర్‌లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయడానికి వచ్చే ఇతర జిల్లా, ప్రాంత సిబ్బందికి ఒక రోజు స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజురు చేస్తామన్నారు. ఓటర్లను గుర్తించడం వారికి ఫారం-12 అందించి జిల్లాలో అత్యధికంగా ఓటింగ్ శాతం పెంచాలని ఆదేశించా రు. అలాగే ఫారం-6, ఫారం-7, ఫారం -8 అప్లికే షన్లను పెండింగ్‌లో లేకుండా నిర్ణీత గడు వులోగా ఆమోదించాలని అధికారులను ఆదేశించారు.



పంచాయతీ కార్యదర్శిపై నిరసన

నవతెలంగాణ- బిజినేపల్లి

మండలంలోని పాలెం గ్రామ మేజర్ గ్రామపంచాయతి యందు స్పెషల్ ఆఫీసర్ భాష, పంచాయతి కార్య నిర్వహణ అధికారి చిన్న బీరయ్యకు శనివారం గ్రామపంచాయతీ సిబ్బంది వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యూనియన్ జిల్లా గౌరవ కార్యదర్శి మందడి అమరేందర్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం అంజనాపురం గ్రామపంచాయతీ కార్మికుడైన బుఖ్య ప్రసాద్‌ను ఒత్తిళ్లకు గురిచేసి ఆత్మహత్య చేసుకోవడానికి కారణమైన పంచాయతీ కార్యదర్శి సురేష్ వెంటనే క్షమాపణ చెప్పి విధులకు తీసుకునే విధంగా కృషి చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శులకు గ్రామ సిబ్బందికి సోదరభావంతో మెలుగుతున్న ఈ తరుణంలో ఇలాంటి అఘాయిత్యానికి గురి చేసిన సురేష్ పైన తగిన చర్య తీసుకోవాలని, క్షమాపణ చెప్పాలని రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న నిరసనలో భాగంగా గ్రామపంచాయతీ సిబ్బంది నిరసన చేశారన్నారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే మంజూరు చేయాలన్నారు. ఎండాకాలం దృశ్య గ్రామపంచాయతీ సిబ్బందికీ అవసరమైన వస్తువులను సమకూర్చాలన్నారు. సిబ్బందినీ తొందరలో పర్మినెంట్ చేయాలని కనీస వేతనం రూ.26వేల తక్షణమే చెల్లించాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, బత్తుల రామేశ్వరమ్మ మశన్న, కొండయ్య, ఆర్మీ వెంకటయ్య, వెంకటేశు, శ్రీధర్, పాల్గొన్నారు.

జిల్లా సైన్స్ అధికారిగా టి.రాజశేఖర్ రావు నియామకం



నవ తెలంగాణ- కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లా సైన్స్ ఆఫీసర్‌గా జిల్లా పరిషత్ హైస్కూల్ వెన్నచర్ల జీవశాస్త్ర ఉపాధ్యాయుడు టి.రాజశేఖర్ రావును నియమిస్తూ డీఈఓ డాక్టర్ గోవింద రాజులు ఉత్తర్వులు జారీ చేశారు. ఆ మేరకు రాజశేఖర్ రావు డీఈఓ కార్యాలయంలో డీఈఓ సమక్షంలో శనివారం జిల్లా సైన్స్ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ ఇక నుండి జిల్లాలో ప్రతీ స్థాయిలో జరిగే అన్ని అధికారిక సైన్స్ కార్యక్రమాలను ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు నిర్వహిస్తూ విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తి కలుగ చేయాలని, విద్యార్థులను ప్రయోగాలు, పరిశోధనల పట్ల ఆసక్తి కలిగేలా కార్యక్రమాలను రూపొందించి జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో కూడా శాస్త్రరంగంలో జిల్లా పేరును అగ్రభాగాన నిలబెట్టాలని అభినందించారు. అదే విధంగా రాజశేఖర్ రావు వ్యక్తిగతంగా కూడా సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ 2020లో ఓవర్ ఆల్ ఛాంపియన్ షిప్ అవార్డ్ దక్కించుకున్నారు. ఇటీవల కాలంలో గుజరాత్ రాష్ట్రంలో జునాగడ్‌లో జరిగిన జాతీయస్థాయి పోటీలో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించారు. జనవరి 15-20 తేదీ వరకు హర్యానా రాష్ట్రంలో జరిగిన ఇండియన్ ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్‌లో సైన్స్ కవితలో పోటీలో మొదటి బహుమతి సాధించారు. గతంలో పని చేసిన కృష్ణా రెడ్డి స్థానంలో కొత్తగా బాధ్యతలు స్వీకరించిన సైన్స్ అధికారి రాజశేఖర్ రావు ఇప్పటికే పలు సైన్స్ ఫేర్లలో పాల్గొంటూ జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో కూడా జిల్లా ను ప్రథమ స్థానంలో నిలిపాడు. పలు ప్రాజెక్టులను సృజనాత్మకంగా చేపడుతూ విద్యార్థుల్లోనే కాకుండా ఉపాధ్యాయులలో కూడా సైన్స్ స్ఫూర్తిని కలగజేశాడు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయ సంఘ నేతలు, ఉపాధ్యాయులు, సైన్స్ ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు అభినందనలు తెలిపారు.

జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన 'పది' పరీక్షలు

నవతెలంగాణ- కందనూలు

ఈ నెల 18 నుంచి ప్రారంభమైన పదో తరగతి వార్షిక పరీక్షలు శనివారం ముగిశాయని డీఈఓ గోవిందరాజులు తెలిపారు. జిల్లాలోని 250 పాఠశాలల్లో చదువుతున్న మొత్తం 10,528 మంది విద్యార్థులు జిల్లావ్యాప్తంగా ఏర్పాటుచేసిన 59 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు రాశారు. జిల్లాలో 10 పరీక్షలు ప్రారంభం నుంచి చివరి వరకు ఎలాంటి అటుపోట్లకు తావు లేకుండా పరీక్షలు పకడ్బందీగా నిర్వహించామని డీఈవో తెలిపారు. పదో తరగతి పరీక్షల చివరి రోజు శనివారం సోషల్ పరీక్షకు 10503 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. 25మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా పరీక్షలను నిర్వహించిన చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్ట్‌మెంటల్ అధికారులు, 10 పరీక్షల్లో పాల్గొన్న అధికారులు, సహకరించిన పోలీస్, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి, విద్యార్థుల తల్లిదండ్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పరీక్షలు ముగియడంలో నాగర్‌కర్నూల్ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షలు ముగియడంతో విద్యార్థులు పరీక్ష కేంద్రం నుండి హుషారుగా తమ ఇళ్లకు పయనమయ్యారు.





ఆటపాటలతో అలరించిన చిన్నారులు



నవతెలంగాణ-నాగర్ కర్నూల్ రూరల్

విద్యతో పాటు నైతిక విలువలు బోధిస్తున్నామని, తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టేందుకు గీతం కిడ్స్ ప్రైమరీ స్కూల్ యాజమాన్యం ఎల్లవేళలా కృషి చేస్తుందని ప్రధానోపాధ్యాయులు ఎం.నాగరాజు అన్నారు. పాఠశాల స్థాపించి ఏడాది కావస్తున్న సందర్భంగా వార్షికోత్సవ కార్యక్రమాన్ని శనివారం స్థానిక మున్నూరు కాపు ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు, పోటీ రంగాల్లో రాణించే విధంగా ప్రావీణ్యం కల్పించి వారిని ఉత్తములుగా తయారు చేస్తున్నామన్నారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులు అన్ని రకాల సాంకేతిక అంశాలను పరిగణంలోకి తీసుకొని భవిష్యత్తు విద్యను అభ్యసించాలంటే ప్రైమరీ అనే పునాది గట్టిగా ఉన్నప్పుడే అది సాధ్యపడుతుందని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. తల్లిదండ్రులు సెల్‌ఫోన్లను పిల్లలకి ఇవ్వరాదన్నారు. విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయులపై ఎంత ఆధారపడి ఉందో, తల్లిదండ్రుల నడవడిక పైన కూడా అదే స్థాయిలో ఉంటుందన్నారు. తల్లిదండ్రులు సహకరిస్తే విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తామన్నారు. విద్యార్థులపై తల్లిదండ్రులకు వాత్సల్యం, ప్రేమ ఉంటే సరిపోదని వారి భవిష్యత్తును గుర్తెరిగి విద్యా బోధనకు సహకరించాలని కోరారు . చిన్నారులు సినిమా పాటలకు గ్రూప్ డాన్సులు చేస్తూ, ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం డాన్స్ ప్రోగ్రాంలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం నుంచి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మంజుల, మానస, శ్రీజ, రేనిజ, మౌసుమి, మాధవి, లావణ్య, శంకర్, తదితరులు పాల్గొన్నారు.



నగదు స్వాధీనం

నవ తెలంగాణ- క్రిష్టా

ఎలాంటి ఆధారాలు లేని నగదును స్వాధీనం చేసుకున్నట్లు కృష్ణ మండల ఎస్సై షేక్ మహమ్మద్ నవీద్ తెలిపారు. మండల పరిధిలోని శనివారం రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద పార్లమెంట్ కోడ్ అమలులో ఉన్నందున కృష్ణ బ్రిడ్జి చెక్‌పోస్ట్ దగ్గర పోలీసులు, కేంద్ర సాయుధ పోలీసు బలగాల తనిఖీలు నిర్వహిస్తుండగా రైచూర్ పట్టణానికి చెందిన ఎండీ.జహీరుద్దీన్ అనే వ్యక్తి కర్నాటక నుంచి రాష్ట్రంలోకి వస్తున్న సందర్భంగా ఆయన కారులో ఒక లక్ష యాభై వేల రూపాయలు ఉన్నందున వాటికి సరియైన పత్రాలు లేనందున పట్టుకొని అట్టి డబ్బులను గ్రీవెన్స్ కమిటీకి పంపించినట్లు ఎస్ఐ తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రజలు ఎవరైనా రూ.50వేల కంటే ఎక్కువ డబ్బులను తీసుకువెళ్లరాదని, ఒకవేళ తీసుకువెళ్తే వాటికి సంబంధించిన పత్రాలను కలిగి ఉండాలన్నారు. లేనిఏడల అట్టి డబ్బులను గ్రీవెన్స్ కమిటీకి పంపిస్తామని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సురేంద్ర బాబు, పోలీస్ సిబ్బందిలు ఉన్నారు.

అమరచింత విద్యార్థికి ఎమ్మెల్యే అభినందనలు

నవ తెలంగాణ- మక్తల్



మక్తల్ నియోజకవర్గంలోని అమరచింత మున్సిపాలిటీకి చెందిన నామాల రవి కుమార్తె నామాల ప్రవళిక ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిపై అభి మానంతో విద్యార్థిని ప్రవళిక పెన్సిల్‌తో ఎమ్మెల్యే చిత్రపటాన్ని అత్యద్భుతంగా చిత్రీకరించింది. తాను గీసిన ఈ చిత్రపటాన్ని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి విద్యార్థి ని ప్రవళిక బహూకరించింది. ఈ సందర్భం గా ప్రవళిక ప్రతిభను మెచ్చుకుంటూ ఎమ్మెల్యే అభినందించారు.

పెండింగ్ వేతనాలను చెల్లించాలి



నవ తెలంగాణ- క్రిష్టా

మండలంలోని గ్రామ పంచాయతీలో పని చేస్తున్న కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏజీ భుటో పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ కార్మిక సంఘం(అనుబంధం) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా పిలుపులో భాగంగా శనివారం మండల ఎంపీడీవో కార్యాలయం వద్ద గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించాలని నిరసన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలిచాలని జీతంతో పని చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రభుత్వం 4 నెలల నుంచి జీతాలు ఇవ్వకపోవడంతో అప్పులు చేసి కుటుంబాన్ని పోషించుకుంటున్నారన్నారు. ప్రభుత్వం కనీస వేతనాలు అమలు చేసి వారాంతపు సెలవులు ఇవ్వాలన్నారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. లేకుంటే ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ చక్రపాణికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు తాయప్ప, కార్మికులు మహాదేవ్, భీమ్మెప్ప, మహదేవప్ప, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

1వ సర్వే నంబర్‌లో భూ సర్వే



నవతెలంగాణ- మరికల్

మండల కేంద్రంలో శనివారం మరికల్ బస్టాండ్ ఎదురుగా ఉన్న మరికల్ మండల సర్వే అధికారి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. సర్వే అనంతరం ప్రతి రిపోర్టును మరికల్ మండల తహసిల్దార్‌కు అందజేస్తామని సర్వే అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

విద్యార్థులకు మజ్జిగ పంపిణీ



నవతెలంగాణ-మరికల్

మరికల్ మండల కేంద్రంలో మరికల్ యువక మండలి ఆధ్వర్యంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్షలు రాసిన పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి ముందుకు వచ్చిన దాతలు మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెలగొంది వీరన్న ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు మజిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించిన పార్టీ అధ్యక్షులకు యువక మండలి అధ్యక్షులు పెంట మీది రవికిరణ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



నవతెలంగాణ - మంగనూర్

మండలంలోని గుర్రావు లింగంపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా విధులను నిర్వర్తించి చక్కని ప్రతిభను కనబరిచారు. కలెక్టర్‌గా అశ్విని, డీఈఓగా రేవతి, ఎంఈఓగా తరుణ్, ప్రధానోపాధ్యాయులుగా మీనాక్షి, ఎస్ఎంసీ ఛైర్మన్‌గా సుష్మిత, ఉపాధ్యాయులుగా హారిక, అనిల్, నవితలు, గన్‌మెన్‌గా శంకర్, అటెండర్‌గా మల్లిఖార్జున్, వ్యవహరించారు. అనంతం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి కేక్ కటింగ్‌తో 5వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేసి వీడ్కోలు చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఛైర్మన్ కిష్టయ్య గౌడ్, రఘు, నరేష్, నర్సిములు, వీవీ.శివాజీ, అర్చన, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బలరాం పాల్గొన్నారు.

వంద రోజులు పూర్తి చేసుకున్న మహిళలకు టైలరింగ్ శిక్షణ

నవతెలంగాణ- మాగనూరు



మండల కేంద్రంలో ఉన్నతి ప్రోగ్రాంపైన శనివారం మాగనూరు మండల సమైక్యలో ఉమ్మడి మండలాలకు సంబదించిన ఉపాధి హామీ పథకంలో వంద రోజులు పూర్తి చేసుకున్నటువంటి మహిళా లబ్ధిదారులకు ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని డీఆర్డీఓ రాజేశ్వరి వారు ప్రారంభించారు. శిక్షణ కాలానికి సంబంధించిన రోజులలో ప్రతిరోజు 272 రూపాయలు లబ్ధిదారులకు శిక్షణ అనంతరం అందజేస్తామని ఆమె తెలిపారు. ఇట్టి శిక్షణ ఎస్‌బీఐ ఆర్.శెట్టి ఆధ్వర్యంలో ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి డీఆర్డీఓ రాజేశ్వరి, సూపరింటెండెంట్ రామకృష్ణ, డీపీఎం మాసన్న, ఏపీఎంఎస్ వనిత కుమారి, బస్వరాజ్ ఏపీవోస్ చంద్రశేఖర్, ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మనం చేసిన సేవలు గుర్తుండిపోతాయి

- కలెక్టర్ కోయ శ్రీహర్ష

నవ తెలంగాణ-నారాయణపేట టౌన్

ప్రతీ ప్రభుత్వ అధికారికి పదవి విరమణ తప్పదని, అధికారులు తమ పదవి కాలంలో ప్రజలకు చేసిన సేవలు శాశ్వతంగా గుర్తుండిపోతాయని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. నారాయణపేట జెడ్పీ సీఈఓ శైలజ పదవి విరమణ కార్యక్రమం శనివారం జిల్లా కేంద్రానికి సమీపంలో గల సింగారం చౌరస్తాలో వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కలెక్టర్ కోయ శ్రీహర్ష, స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జడ్పీ సీఈఓ శైలజ 6 నెలల క్రితం పేటకు బదిలీపై వచ్చారని, నల్గొండ నుంచి నారాయణపేటకు వస్తుందా? లేదా అనే సంశయం నెలకొందని, కానీ ఆమె ఇక్కడికి వచ్చి ఈ 6 నెలల పాటు చిత్తశుద్ధితో పని చేశారని కితాబునిచ్చారు. శాసనసభ ఎన్నికల్లో గ్రీవెన్స్ కమిటిలోను పారదర్శకంగా విధులు నిర్వహించారన్నారు. ప్రస్తుతం ఆమె విరమణ పొందుతుంటే ఒక మంచి అధికారి విడిపోతున్నట్లు అనిపిస్తోందన్నారు. విధి నిర్వహణలో ఆమె సహకారం మరవ లేనిదని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం పదవి విరమణ పొందుతున్న జెడ్పీ సీఈఓ శైలజ మాట్లాడుతూ నల్గొండలో విధులు నిర్వహించడం ఎంతో గర్వ కారణమని, అక్కడి నుంచి నారాయణపేటకు వచ్చి ఇక్కడే పదవి విరమణ పొందడం జీవితంలో మరచి పోలేనన్నారు. ఏ అధికారి అయిన తెలియని విషయాన్ని అడిగి తెలుసుకోవాలని, చేసే ప్రతీ పనిని ముందుగానే ప్లాన్ చేసుకోవాలని





సూచించారు. సుదీర్ఘ కాలంగా తాను ఎంపీడీఓగా నల్గొండలోనే విధులు నిర్వహించానని, తొలిసారి 2014లో ఎలక్షన్‌లో మహబుబ్‌నగర్‌లో పని చేశానని గుర్తు చేశారు. అధికారులు నెగెటివ్ ఆలోచనలను తీసి వేయాలన్నారు. తీసుకున్న జీతానికి న్యాయం చేయాలన్నారు. తాను కూడా విధి నిర్వహణలో అటు పోట్లు ఎదుర్కొన్నానన్నారు. తన భర్త సహకారం మరవలేనిదని, ప్రతి మగవాడి విజయం వెనక ఒక స్త్రీ ఉంటుందని, కానీ తన విజయం వెనక తన భర్త ఉన్నాడన్నారు. ప్రభుత్వ ఉద్యోగం చేయడం గొప్ప అని, ఉన్నతాధికారులు చెప్పిన పనిని ఆసక్తి, ఇష్టంతో చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలను అమలు చేయడంలో అధికారులు శ్రద్ధాసక్తులను కనబర్చాలని సూచించారు. నల్గొండ నుంచి నారాయణ పేటకు రావడం అదృష్టమన్నారు. విరమణ పొందుతున్న సీఈఓ శైలజ దంపతులను కలెక్టర్, స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ శాలువాతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ శాఖలకు చెందిన జిల్లాస్థాయి అధికారులు జెడ్పీ సీఈఓతో కలిసి పని చేసిన అనుభవాలను గుర్తు చేస్తూ ఆమె చేసిన సేవలను కొనియాడారు. జడ్పీ డిప్యూటీ సీఈవో జ్యోతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డీఆర్డీఏ రాజేశ్వరి, జిల్లా పంచాయతీ అధికారి అనిత, డీడబ్ల్యూఓ నరసింహ, జిల్లా బీసి సంక్షేమ అధికారి కృష్ణమాచారి, మత్స్య సహకార సంఘం జిల్లా అధికారి టైటస్ పాల్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సౌభాగ్య, షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కన్యాకుమారి, డీపీఆర్ఓ ఎం.ఎ.రషీద్, డీటీఓ యాదగిరి, ఇతర శాఖల జిల్లా అధికారులు, జెడ్పీ కార్యాలయ అధికారులు, సిబ్బంది, జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

షీ-టీమ్స్ బృందంతో మహిళలకు, బాలికలకు భరోసా

- ఎస్పీ యోగేష్ గౌతమ్

నవతెలంగాణ- నారాయణపేట టౌన్

నారాయణపేట జిల్లాలో మహిళలు, విద్యార్థినిలు ఎవరైనా వేధింపులకు గురైన ర్యాగింగ్ ఈవ్‌టీజింగ్ చేసిన వెంట నే జిల్లా షీ-టీమ్ పోలీసులను సంప్రదించాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపేట జిల్లాలో షీ-టీమ్స్ బృందాలు ప్రభుత్వ కళాశాలలో, పాఠశాలల్లో, తెలంగాణ మోడల్ స్కూళ్లలో, రెసిడెన్షియల్ స్కూల్‌లలో కేజీబీవీ స్కూళ్లలో విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీ-టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ మొదలగు వాటిపై అవగాహన కల్పించారు. ప్రతి కళాశాలలో స్టూడెంట్స్, లెక్చరర్స్‌తో కలిసి యాంటీ ర్యాగింగ్ టీమ్స్ ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతు షీ-టీమ్స్ ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తాయని తెలిపారు. షీ-టీమ్ కంప్లైంట్ క్యూఆర్ కోడ్ గురించి తెలియజేస్తూ ఆన్‌లైన్ ద్వారా ఎక్కడి నుండి అయిన ఫిర్యాదు చేసేందుకు ఉపయోగపడే ఈ షీ-టీమ్ కంప్లైంట్ క్యూఆర్ కోడ్ స్కానింగ్ పోస్టర్స్‌ను జిల్లాలో బస్సులో, బస్టాండ్‌లలో, సినిమా హాల్, స్కూల్స్, కళాశాలలు, ఇతర ముఖ్యమైన, రద్దీ ప్రాంతాలలో అతికించబడి ఉంటాయని జిల్లాలో ఎవరైనా బాధిత మహిళలు షీ-టీమ్‌కు ఫిర్యాదు చేయాలనుకున్నప్పుడు ముందుగానే తమ మొబైల్ నందు క్యూఆర్ కోడ్ స్కానర్‌ను కలిగి ఉండాలని తమ ఫోన్‌తో పోస్టర్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా లింక్ వస్తుంది. దీనిని క్లిక్ చేయగానే పిర్యాదు ఫోరం ఓపెన్ అవుతుంది. అందులోని పేరు లొకేషన్ తదితర వివరాలను



పూరించి సబ్మిట్ చేయగానే జిల్లా పోలీస్ కార్యాలయంలో షీ-టీమ్ సాఫ్ట్‌వేర్ విభాగానికి చేరుతుందని, అక్కడ నిరంతరం పర్యవేక్షించే సిబ్బంది ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో వచ్చే ఫిర్యాదులను స్వీకరించి ఆ లొకేషన్‌కు దగ్గరలో ఉన్న పోలీస్ అధికారులకు ఫార్వర్డ్ చేయడంతో సంబంధిత అధికారులు లొకేషన్‌కు చేరుకొని చర్యలు తీసుకుంటారన్నారు. ఎలాంటి వేధింపులకు గురయ్యే మహిళలు షీ-టీంకు ఫిర్యాదు చేయ దలచుకునే వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యం గా ఉంచబడతాయన్నారు. అంతే కాకుండా మహిళలను ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పు డు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడిం చిన వెంటనే 100 లేదా షీ-టీమ్ వాట్సప్ నెంబర్ 8712670398లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

నవ తెలంగాణ-మక్తల్

జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, సైబర్ నేరాగళ్ళ పట్ల జాగ్రత్తగా ఉండాలని మక్తల్ టౌన్‌లో పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ బలరాం మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసలు కారాదని, గంజాయి, డ్రగ్స్ మద్యం, ధూమపానం మొదలైనవి వాడటం వలన మానసిక శారీరక సమస్యలతో పాటు ఆర్థిక సమస్యలు ఏర్పడి దొంగతనాలకు పాల్పడి తద్వారా అసాంఘిక కార్యకలాపాలు చేస్తూ చివరికి ప్రాణాలు కూడా కోల్పోతున్నారు. యువత హత్తుప్రదార్థాలకు ఆకర్షితులై బానిసలు కావడం జరుగుతుందన్నారు. అనంతరం అనేక నేరాలకు పాల్పడతారన్నారు.

చాలామంది డబ్బు లేక దొంగతనాలకు, దోపిడీలకు పాల్పడడం జరుగుతుందని, అనేక రోగాల బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవడం జరుగుతుందన్నారు. అందువల్ల ప్రజలకు వాటికి



దూరంగా ఉండి మంచి అలవాట్లను అలవర్చుకోవాలని ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని అవగాహన కల్పించారు. సైబర్ నేరాలపై పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరగాళ్ల చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని వాట్సాప్, ఫేస్‌బుక్‌లో వచ్చే లింకులను ఓపెన్ చేయరాదని, తక్కువ ధరకే ఆన్‌లైన్‌లో వస్తువులు దొరుకుతున్నాయని చాలామంది తెలియ కుండా డబ్బులు పంపించడం జరుగుతుందన్నారు. ఆన్‌లైన్ రుణ యాప్స్ నుండి డౌన్‌లోడ్ చేసుకుని లోన్స్ తీసుకోవడం వలన వాళ్ల పెట్టే బాధలకు భరించలేక చాలామంది చనిపోతన్నారన్నారు. అలాంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండి తోటి వారికి అవగాహన కల్పించాలన్నారు. సైబర్ నేరాలు నుండి మోసపోతే వెంటనే 1930, 100 డయల్‌కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బలరాం, కానిస్టేబుల్స్ నరేష్, మనోహర్, హోంగార్డ్ శ్రీహరి, పాల్గొన్నారు.

కూలీలకు పదిలక్షల ఇన్సురెన్స్ చేయాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం

నవతెలంగాణ-నారాయణపేట టౌన్

ప్రభుత్వ అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో పర్యటనలు జరిపి గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ డిమాండ్ చేశారు. శనివారం నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల పరిధిలోని అన్నాసాగర్ నల్ల చెరువులో జరుగుతున్న ఒంద్రు మట్టి పని చేస్తున్న నర్సాపూర్, అన్నాసాగర్ కూలీలతో గోపాల్ సమావేశమై మాట్లాడుతూ ప్రభుత్వ అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి కూలీలకు అందే సౌకర్యాల గురించి వారికి అందుతున్న కూలీ డబ్బులు వారికి ప్రభుత్వం నిర్ణయించిన కూలీ అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పని చేసే ఉపాధి కూలీలకు మస్టర్లు, పేస్లిప్‌లు ఇవ్వడం లేదని దీని వల్ల వారికి ఎంత కూలి పడుతుందో కూడ తెలుసుకునే అవకాశం లేదని, రేపు కూలీల ఖాతాలలో డబ్బులు పడకపోతే అధికార యంత్రాంగాన్ని ప్రశ్నించడానికి ఆధారం కూడా ఉండదన్నారు. కూలీల కు పనిచేసే ప్రదేశాలలో మంచినీరు, సేద తీరడానికి టెంట్లు అదేవిధంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు ప్రథమ చికిత్స పెట్టె వంటి కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదన్నారు. గత సంవత్సరం పని చేసిన ఉపాధి కూలీల డబ్బులు ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రస్తుతం పనులు ప్రారంభమై 5 వారాలు గడిచిన ఇప్పటికి ఒక్క రూపాయి కూడ కూలీల ఖాతాలో పడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పని చేసిన 15 రోజుల లోపు కూలీల ఖాతాలో డబ్బులు జమ చేయాలని, కానీ ఇప్పటి వరకు కూలీల ఖాతాలలో డబ్బులు జమ చేయడం లేదన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పనిలో కనీస కూలి 277 ఉంది సంఘం పోరాటం ఫలితంగా రూ.300 పెరిగింది. ఇప్పటికీ రూ.150 కూడా దాటడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఉపాధి హామీకి బడ్జెట్‌లో నిధులు తగ్గిస్తూ నిర్వీర్యం చేయడానికి పూనుకుందన్నారు. ప్రభుత్వాలు కులీల ఖాతాలలో డబ్బులు జమ చేయకుండా శ్రమ దోపిడీ చేస్తున్నదని విమర్శించారు. చాలామంది కూలీలకు జాబ్ కార్డులు లేవని వారు పని చేసిన వారి ఖాతాలలో డబ్బులు జమ కావడం లేదని కాబట్టి కొత్త జాబ్ కార్డులు వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీలో 150 రకాల పనులు చేస్తున్నారని పనిని బట్టి అదనపు బత్యాన్ని అందిచవలసి ఉన్న ఇవ్వడం లేదన్నారు. ఉపాధి హామీలో పని చేస్తున్న కూలీలకు రూ.10 లక్షల ఇన్సురెన్స్ చేయాలని డిమాండ్ చేశారు.

కూలీలకు పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు, కూలీ డబ్బులు వెంటనే చెల్లించకపోతే తెలంగాణ వ్యవసా య కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి శివకుమార్, రైతు సంఘం మండల కార్యదర్శి నర్షిములు, యూనియన్ జిల్లా నాయకుకు భీమ్షప్ప, మొగులప్ప, ఉపాధి కూలీలు రాజు, నరేష్, వెంకటప్ప, అషమ్మ తదితరులు పాల్గొన్నారు.





శాంతి భద్రతల పరిరక్షణకు కవాతు

- ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి

నవ తెలంగాణ-మక్తల్

జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కవాతు నిర్వహించడం జరుగుతుందని ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా శనివారం మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక గ్రామాలైన పంచాదేవ్ పాడు, చిట్యాల గ్రామాలలో పోలీసులు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలు (ఐటీబీపీ) కవాతు నిర్వహించడం జరిగిందని ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణకు, ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రజలంతా నచ్చిన వ్యక్తికి ఓటు వేసేలా ప్రశాంతమైన వాతావరణం లో ఎన్నికలు సజావుగా జరిగే విధంగా చూస్తామని ఎస్సై తెలిపారు. ప్రజలకు ఎన్నికల పట్ల అభద్రత భవం లేకుండా భరోసా కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో కేంద్ర సాయుద పోలీస్ బలగాలు, పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

మంట అంటించిన గుర్తు తెలియని వ్యక్తులు

నవతెలంగాణ- ఉట్కూర్

మండల పరిధిలోని కొల్లూర్ గ్రామ గేటు నుండి ఊట్కూర్‌కు వెళ్లే మక్తల్-నారాయణపేట్ ప్రధాన రహదారి పక్కన గుర్తు తెలియని వ్యక్తులు మంటలు అర్టించడంతో హరితహారంలో భాగంగా నాటిన మొక్కలు కాలిపోతున్నాయి విషయాన్ని తెలుసుకున్న ఎంపీడీవో ధనంజయ గౌడ్ గ్రామ పంచాయతీ కార్యదర్శి తాజ్ ట్రాక్టర్‌లో నీటిట్యాంక్‌తో మంటలపై నీళ్లతో మంటలను అదుపులో తీసుకొచ్చారు. కొత్త మేరకు మొక్కలు కాలిపోయిన మిగతా మొక్కలను కాలిపోకుండా రక్షించారు. అనంరతం గుర్తుతెలియని వ్యక్తులు మంటను అంటించడంతో హరితహారంలో నాటిన మొక్కలు కాలిపోయాయని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పంచాయత్ కార్యదర్శి పేర్కొన్నారు. ఈ మధ్యన రోడ్డుకు ఇరువైపున మంటలు అంటించడం ఎక్కువైపోతుందని దీనితో హరితహారంలో నాటిన కాలిపోతున్నాయని, మండల ప్రజలు రాబోతున్నారు. కోట్లాది రూపాయలు ఖర్చు చేసి హరితహారంలో మొక్కలు నాటిన ఇలాంటి సంఘటనలతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరకుండా పోతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇలాంటి సంఘటనలు పునరుద్ధం కాకుండా అధికారి చూడాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

ధర్మన్న కుంట చెరువు సర్వే చేశాం : తహసీల్దార్

మరికల్ : మండల కేంద్రంలో ప్రధాన రహదారి పక్కన ఉన్న ధర్మన్న కుంట చెరువు భూములను సర్వే చేశామని మరికల్ మండల తహసిల్దార్ సునీత తెలిపారు. శనివారం తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మండల కేంద్రంలోని రైచూర వెళ్లే రహదారి లో ఉన్న ధర్మన్న కుంట చెరువు అక్రమాలకు గురవుతుందని నారాయణపేట సీపీఐ నాయకులు పి.వెంకటేష్ నాయకులు చేసిన ఫిర్యాదు మేరకు ధర్మన్న కుంట చెరువును సర్వే అధికారుల ద్వారా సర్వే చేయించారు. ఎఫ్‌టీఎల్ ఏరియా ధర్మన్న కుంటలో దాదాపు 20 ఎకరాల 5 గుంటల భూమిని మరికల్ మండల సర్వే అధికారులు గుర్తించారు. త్వరలోనే బోర్డుని ఏర్పాటు చేసి కంచెకు ఏర్పాటుకే చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో 757 కు సంబంధించిన భూమిలో అంతర్గత రహదారిని కబ్జా చేశారని ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు మరో మూడు రోజుల్లోపు మండల సర్వే అధికారులతో సర్వే నిర్వహిస్తామని ఆమె వివరించారు.

మల్లు రవి కలిసిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ - ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం మరియు జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ గమ స్వగృహం నందు కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవి ను జాతీయ కాంగ్రెస్ కెకెసి ధరూర్ మండల అధ్యక్షుడు సీ.రాముడు,పూలే బొకే ఇచ్చి,మర్యాదపూర్వకంగా కలిశారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

జొన్నల మూటతో శ్రీశైలంకు

నవతెలంగాణ - గట్టు



గట్టు మండుటెండల్లో కాలినడకే కష్టం అనుకుంటున్న తరుణం లో ఓ యువ రైతు తాను రెక్కలు ముక్కలు చేసి పండించిన పంటలోని ఓ మూటను శ్రీశైలం మల్లన్నకు సమర్పించాలని తలచి, ఆ మూటను మోసుకుంటూ శ్రీశైలం బాటపట్టాడు. వివరాల్లో కెళ్తే కర్ణాటకలో బీజాపూర్ జిల్లా సిందగీ ప్రాంతానికి చెందిన యువ రైతు 50 కేజీల జొన్నల బస్తాను మెడపై వేసుకొని శ్రీశైలానికి పాదయాత్ర ప్రారంబించాడు. పాదయాత్ర చేసు చేసుకుంటూ దాదాపు 200 కిలోమీటర్లు నడిచి శనివారం బల్గెర గ్రామం చేరుకున్నాడు మధ్యాహ్నం చెట్టు కింద కాసేపు సేదతిరి మరో రెండు వందల కిలోమీటర్ల ప్రయాణాన్ని జొన్న బస్తాతొ ప్రారంభించి, తన భక్తి భావాన్ని చాటుకున్నాడు. కర్ణాటక యువ రైతు భక్తిని చూసి తోటి పాదయాత్రికలతో పాటుగా స్థానుకులు సైతం మెచ్చుకుంటున్నారు.

ప్రశాంతంగా ముగిసిన పదో తరగతి పరీక్షలు

నవతెలంగాణ - ఉండవల్లి

పదో తరగతి పరీక్షలు శనివారంతో ప్రశాంతంగా ముగిశాయి. మొత్తం మూడు సెంటర్ల యందు విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాశారు. ఇక్కడ మాల్ ప్రాక్టీస్ జరగకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహణ కొనసాగింది. పరీక్ష కేంద్రంలో 1 44 శిక్షణ అమలు పరుస్తూ బయట ఎక్కడుంటే జిరాక్స్ సెంటర్లు తెరవకుండా పకడ్బందీ ఈ పరీక్షలు నిర్వహణ చేపట్టినట్టు మండల విద్యాధికారి శివప్రసాద్ తెలిపారు. చీఫ్ సూపరింటెండెంట్ డివో ఇన్ ఈజ్ లెటర్లు పోలీస్ శాఖ అప్రమత్తంగా వ్యవహరించడంతో ఇక్కడ ఎటువంటి ఇబ్బంది లేదు రాకుండా పరీక్షలు నిర్వహించారు పరిష కేంద్రంలోని విద్యార్థులకు అన్ని వసతులు సౌకర్యాలు కల్పిస్తూ విద్యాశాఖ చర్యలు తీసుకున్నట్లు వారు తెలిపారు.

నేటి సన్మాన సభకు తరలిరండి



నవ తెలంగాణ - ఆత్మకూరు

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎంబిసి చైర్మన్ గా వడ్డెర జైపాల్ గారిని నియమించడం జరిగింది. కావున ఆయనను నేడు వనపర్తి పట్టణంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాలు నందు ఉదయం తొమ్మిది గంటలకు సన్మాన కార్యక్రమం ఉంటుంది. కావున ఇట్టి కార్యక్రమానికి వడ్డెరలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆత్మకూరు మున్సిపాలిటీలోని ఖానాపురం గ్రామంలో శనివారం కరపత్రం విడుదల చేశారు .ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూరు వడ్డెర సంఘం అధ్యక్షులు ఈర్ల డిండ్ల రాంబాబు, కోశాధికారి ఈర్ల దిండ్ల గోవిందు, వడ్డెర సంఘం నాయకులు గోపాల్, రాము, తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకకు హాజరైన నాయకులు



నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామానికి చెందిన నగిరి రాధఆంజనేయులు కుమార్తె కృష్ణవేణి రిసెప్షన్ వేడుకకు మండలంలోని ఆయా పార్టీల నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన వధూవరుడు కృష్ణవేణి,మహేష్ బాబును ఆశీర్వదించారు.కార్యక్రమంలో పెద్దలు,నాయకులు, యువకులు ఉన్నారు.

నేడు డీఎస్సీ మెటీరియల్ పంపిణీ

వనపర్తి : డీఎస్సీ కోసం సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు %బాలా-దీక్ష% (సాయమ్మ- బుచ్చన్న) చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 2000 మందికి ప్రత్యేకంగా సిద్ధం చేయించిన మెటీరియల్ ఉచితంగా పంపిణీ చేయాలని చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కుమారి పద్మారాణి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 11 గంటలకు జంగిడిపురంలోని వాగ్దేవి జూనియర్ కళాశాల లో పంపిణీ చేస్తామని తెలిపారు. గతంలోనూ తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో 3000 మంది నిరుద్యోగ యువతకు గ్రూప్స్ కాంపిటీటివ్ పరీక్షల కోసం, ఎస్సై, కానిస్టేబుల్ పరీక్షల కోసం మెటీరియల్ పంపిణీ పంపిణీ చేశామని గుర్తు చేశారు. అదే మాదిరిగా ఇప్పుడు డీఎస్సీ అభ్యర్థుల కోసం సిద్ధం చేసిన మెటీరియల్ ను పంపిణీ చేయనున్నామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియం చేసుకోవాలని వారు కోరారు.

ముగిసిన పదవ తరగతి పరీక్షలు



ఆత్మకూరు : ఆత్మకూరు, అమరచింత మండల కేంద్రాలలో గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షలు శనివారం ముగిశాయి .ఆత్మకూరు పట్టణంలో మూడు పరీక్ష కేంద్రాలకు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ,ప్రభుత్వ ఉన్నత పాఠశాల మూడు కేంద్రాలలో 595 మంది విద్యార్థులు మరియు ఆమర చింత పట్టణం నందు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, మరియు డిఎంఆర్ పాఠశాల యందు రెండు కేంద్రాల కలిపి 306 మంది విద్యార్థులు పరీక్షలు రాయడం జరిగింది. ఇట్టి పరీక్షలు శనివారంతో ముగిసినవి.

మానవత్వం చాటుకున్న విద్యార్థిని నవిత



ధరూర్ :జోగులాంబ గద్వాల జిల్ల ధరూర్ మండల కేంద్రంలోని ర్యాలం పాడు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన భార్యతో కలిసి శనివారం మధ్యాహ్న సమయంలో రాయిచూర్‌కు వెళ్దామనుకొని ధరూర్ బైపాస్ రోడ్డుమీద నిల్చొని బస్సు కోసం ఎదురుచూస్తున్న సమయంలో ఎండవేడిమికి తట్టుకోలేక ఒక్కసారిగా కుప్పకూలి క్రిందపడిపోయారు.అదే రోడ్డు మార్గాన ధరూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థిని నవిత వృద్ధునికి మంచి నీళ్ళు అందిం చి తన స్నేహితుల సహాయంతో ప్రక్కనే ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ దగ్గరకు అతి కష్టంమీద తీసుకొని వెళ్లి పడుకోబెట్టింది.ఇదంతా దగ్గరుండి గమనించిన సామాజిక తెలంగాణ పత్రిక న్యూస్ రిపోర్టర్ బిజ్వారం తిరుమలేష్,విద్యార్థిని నవితతో మాట్లాడుతూ ... ఏమైతడమ్మా ఈ పెద్ద మనిషి అని అడుగగా అందుకు విద్యార్థిని నవిత బదులిస్తూ...ఎవరైతే ఏంటి అంకుల్ కష్టంలో ఉన్న వారికి మనవంతుగా సాటి మనిషికి సహాయపడటమే నా ఉద్దేశమని బదులిచ్చారు.ఇది విన్న అక్కడ చూస్తున్నవారంత ఒక్కసారిగా సైలెంట్ అయిపోయి విద్యార్థిని మనస్తత్వానికి ఫిదా అవుతూ,అభినందనలు తెలిపారు. నవితతో పాటుగా వారి స్నేహితులను బిజ్వారం తిరుమలేష్ అభినందించి తన సెల్‌లో వారి దృశ్యాలను తన సెల్ లో బంధించారు.

ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు పోస్టల్ బ్యాలెట్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పార్లమెంట్ ఎన్నికలలో విధులు నిర్వహించే ప్రతి ఉద్యోగికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శనివారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యంపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి బి. యం. సంతోష్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహన్, ముసిని వెంకటేశ్వర్లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ ముగిసిన వెంటనే సదరు ఉద్యోగులందరికీ తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ అందించే దిశగా అవసరమైన మేర అదనపు ఫారం 12 లు సిద్ధం చేసుకోవాలని, ఎన్నికల సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించే సమయంలో అవసరమైన మేర కంప్యూటర్లు ఏర్పాటు చేసి ఫారం 12 లు అందజేసి ఉద్యోగి ఆప్షన్ తీసుకోవాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఉద్యోగుల నుంచి ఫారం 12 తీసుకొని ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు ఒక ప్రత్యేక అధికారిని కేటాయించాలని, ఆన్ లైన్ లో నమోదు చేసిన ఫారం 12 లు సంబంధిత పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారుల వద్దకు వెళ్తాయని అన్నారు. పార్లమెంట్ నియోజకవర్గం హెడ్ క్వార్టర్ లో మే 3న, పార్లమెంట్ పరిధిలోని



అసెంబ్లీ సెగ్మెంట్లలో మే 4 నుంచి మే 8 వరకు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసి పోస్టల్ బ్యాలెట్ ఓట్లు స్వీకరించాలని తెలిపారు. పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారికి ఫారం 12 సమర్పించి ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది తమ ఓటు హక్కు పోస్టల్ బ్యాలెట్ ద్వారా పొందవచ్చని తెలిపారు. 85 సంవత్సరాల పైబడిన సీనియర్ సిటిజెన్లకు, దివ్యాంగులకు ఇంటి వద్దనే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాన్ని ఎన్నికల కమీషన్ ప్రవేశపెట్టిందని, ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించు కోవాలనుకునేవారు ఏప్రిల్ 23 లోపు ఫారం 12 డి సమర్పించాలని అన్నారు. రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో దరఖాస్తులను పరిశీలించి ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునే అర్హులను ఏప్రిల్ 25 నాటికి ఎంపిక చేస్తారని, ఏ.ఆర్.ఓ లు షెడ్యూల్ రూపొందించి బూత్ స్థాయి అధికారుల ద్వారా ఇంటికి వచ్చే షెడ్యూల్ సమాచారం ఓటర్లకు అందించడం జరుగుతుందని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా ఎన్నికల అధికారి బి.యం. సంతోష్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ, ఎన్నికల విధి నిర్వహణ కారణంగా పోలింగ్ రోజు ఓటు వేసే అవకాశం లేని ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్స్ సదుపాయం కల్పించాలని కలెక్టర్ తెలిపారు. 85 ఏళ్ళ వయస్సు గల వారు, దివ్యాంగులు దరఖాస్తు చేసుకుంటే వారి ఇంటి వద్దకు పోలింగ్ అధికారులు వచ్చి ఓటు వేసే అవకాశం కల్పిస్తారని ఏ తేదీ ఏ సమయంలో వచ్చేది ముందుగానే సమాచారం ఇవ్వాలని అధికారులకు సూచించారు. పోస్టల్ బ్యాలెట్లు, ఇంటి వద్ద ఓటింగ్ పొందడానికి ఫారం 12 డీ లను రిటర్నింగ్ అధికారికి ఏప్రిల్ 23 లోపు సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. ఎన్నికలలో విధులు నిర్వహించే ఉద్యోగికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించే విధంగా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్డీవో రామచందర్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.

గుమస్తా ప్రసాద్‌కు ప్రభుత్వమే వైద్యం అందించాలి

- పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేయాలి



నవతెలంగాణ - పానగల్

రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో వేతనాలు ఇవ్వకపోవడంతో పాటు అధికారుల వేధింపులతో ఖమ్మం జిల్లా కొనిచర్ల మండలం అంజనాపురం గ్రామపంచాయతీ గుమస్తా, భూక్య ప్రసాద్ ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. చావు బతుకుల మధ్య కొనసాగుతున్న ఆయనకు మెరుగైన వైద్యం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీఐటీయూగా డిమాండ్ చేస్తున్నాం.తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ %డ% వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు. పాన్గల్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యాలయంల ముందు శనివారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ పానగల్ మండల అధ్యక్ష కార్యదర్శులు సుగ్రీవుడు. యాదగిరి. కోశాధికారి కసన్ నాయక్, మండల ఉపాధ్యక్షులు ఎల్లస్వామిలు. అన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. గ్రామపంచాయతీ కార్మికులు 20 ఏళ్ల నుంచి పనిచేస్తున్న. అతనికి మూడు నెలల వేతనం ఇవ్వడం లేదు, దీంతో కుటుంబ పోషణ భారమైందని పెండింగ్ వేతనాలు ఇవ్వాలని పదేపదే అడుగుతున్నావని పంచాయతీ కార్యదర్శి అతని పనిలోకి రావద్దని ఆదేశించాడు. స్పెషల్ అధికార దృష్టికి సమస్యను తీసుకెళ్లగా పనిచేసుకోవాలని ప్రసాద్కు సూచించారు. కార్యదర్శి మాత్రం ప్రసాద్ ను పనిలోకి రావద్దని వస్తే పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేసి కేసు పెడతామని బెదిరించి పనిలో నుంచి పంపేశారు. దీంతో మనస్థాపన చెందిన ప్రసాద్ గురువారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నారు. ప్రస్తుతం అయిన ఖమ్మం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు, పరిస్థితి విషమంగా ఉంది, ఈ సంఘటనకు కారణమైన పంచాయతీ కార్యదర్శి పై చర్య తీసుకోవాలని. ప్రసాద్కు మెరుగైన వైద్యం అందించి. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్నటువంటి వేతనాలను తక్షణమే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ



కార్మికులు. సురేష్. తిరుపతయ్య. చంద్రశేఖర్ బాలస్వామి హరిజన అయ్యా. ఎల్లమ్మ భాగ్యమ్మ కృష్ణమ్మ. వివిధ గ్రామపంచాయతీల కార్మికులు పాల్గొన్నారు

ఉపాధి హామీ కార్మికుల సమస్యలు పరిష్కారించాలి

- పని చేయని వారికి,ఉద్యోగుల జాబ్ కార్డులోకి రూపాయాలు ...
- అజ్జకోలులో నయ దందాకు నాయకుల అండదండలంటు ఆరోపణలు
- లబ్దిదారులకు న్యాయం చేయాలని డిమాండ్
- మౌనాన్ని వీడాలని అధికారులపై విమర్శలు

నవతెలంగాణ - మదనాపురం

వంద రోజుల పనిలో కష్టపడి చెమటోడ్చుతున్న ఉపాధి కూలీలకు తక్కువ డబ్బులను వేయిస్తు అనుకూల మనుషులకు ఎక్కువ డబ్బులు పడేటట్లు చేస్తూ ప్రభుత్వ ఆదాయాన్ని దళారుల పాలు చేస్తున్న వ్యక్తి బాగోతం నిదానంగా బయటపడుతుంది. మదనాపురం మండలంలోని అజ్జకోలు గ్రామానికి చెందిన ఉపాధి హామీ మేటి డ్యాం రాజు చేస్తున్న నిర్వాహకం పట్ల గ్రామస్తులు రోజు రోజుకు ఆరోపణలు చేస్తులన్నా సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు మౌనంగా ఉండటం పట్ల విమర్శలు గుప్పిస్తున్నారు. సంవత్సర కాలంగా జరిగిన పనులకు అసలైన లబ్దిదారులకు అరకొర రూపాయలు వస్తుంటే రాజు అనే మేటి మాత్రం వారికి



దగ్గరగా ఉన్న వ్యక్తులకు,డామినేట్ చేసే నాయకులకు, నిలదీసే పెద్దల జాబ్ కార్డులకు,పని చేయని వారికి,ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబ సభ్యులకు మాత్రం వేల రూపాయలు వచ్చేటట్లు దిక్కుమాలిన పని చేశాడని కొందరు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధికారులు ఇలాంటి గూడు పుఠాని వారి పట్ల దృష్టి సారిస్తే లక్షల్లో రికవరీ చేయొచ్చని గుర్తు చేస్తున్నారు.పార్టీలు ఏవి అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకుల దగ్గర చేతి వాటాలు కలుపుతున్న డ్యాం రాజు అనే మేటి పైన పిర్యాదులు చేసినా,సమాచారం కోరినా అధికారులు మౌనవ్రతంగా ఉండటాన్ని కూడా తప్పు బడుతున్నారు.ఎట్టి కష్టం చేసి జీవన శైలికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న అసలైన పేద వాళ్ళ కడుపులు కొడుతూ పని చేయకపోయినా మాటగాల్ల కడుపులను మేటి నింపడం సిగ్గు చేటన్నారు.ఇలాంటి దుస్థితిని ప్రోత్సహిస్తున్న నాయకుల జాబ్ కార్డులో కూడా వేల రూపాయలు ఎలా పడ్డాయని,అడిగితే కథలు చెప్తూ ఆ పనులవి,ఈ పనులవి అంటూ చిల్లర రాజకీయాలతో మభ్య పెట్టడం హేయనీయంగా ఉందంటూ వాపోతున్నారు.అధికారులు ఇప్పటికైనా అసలైన లబ్దిదారులను గుర్తించి వృదా అయిన ప్రభుత్వ ఖజానాన్ని రికవరీ చేయాలని అలా చేస్తేనే దిక్కుమాలిన తప్పులు పునరావృతం కాకుండా ఉంటాయని సూచిస్తున్నారు.



వడ్డెరులను ఎస్టీ జాబితాలో చేర్చాలి



నవతెలంగాణ - మదనాపురం

వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతూ నియోజకవర్గ వడ్డెర సంఘం అధ్యక్షులు వడ్డే కృష్ణ అధ్వర్యంలో నాయకులు దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డికి శనివారం వినతి పత్రం అంద జేశారు.ఈ సందర్భంగా వడ్డే కృష్ణ మాట్లాడారు. వడ్డెరులు బీసిలుగా ఉండటం వల్ల విద్య, ఉపాధి,ఆర్థిక,రాజకీయ రంగాలలో వెనుకబడ్డారని గుర్తు చేశారు.వడ్డెరుల కుల అభ్యున్నతికి ఏకైక పరిష్కార మార్గం వారిని ఎస్టీ జాబితాలో చేర్చడమే మార్గమని వెల్లడించారు.అందరి అభిప్రాయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని వారు కోరారు.కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు వడ్డే శాంతన్న,వడ్డే శేఖర్,వడ్డే రాజు, వడ్డే బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

సర్వే అంగన్వాడీల సెక్టార్ సమావేశం

నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని సీడీపీఓ కార్యాలయం నందు శని వారం ఆత్మకూర్, అమరచింత ,అముడబాకుల సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ టీచర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం నందు పిల్లలకు సంబంధించిన ఎత్తు బరువు సక్రమంగా నిర్వహించి నమోదు చేయాలని సూచించారు.వీటికి సంబంధించిన స్కేల్ ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే ఫ్యామిలీ సర్వే చేయాలన్నారు. కార్యక్రమంలో ఆత్మ కూరు సీడీపీఓ భారతి, సూపర్వైజర్ శ్రీలత ,నర్మదా, సబిత, వివిధ సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

వరి ధాన్యం దొంగలించే ముఠా అరెస్టు

- రూ.3 లక్షల 40 వేల నగదు, అశోక్ లేలాండ్ వాహనం సీజ్

నవతెలంగాణ - పెబ్బేరు

వనపర్తి జిల్లాలో పలు మండలాల్లో వరి కల్లాల్లో రైతులుంచిన వరి ధాన్యాన్ని దొంగలించే ముఠాను శనివారం పెబ్బేరు పోలీసులు బైపాస్ వద్ద పట్టుకున్నారు. ఎస్సై సాయి ప్రసాద్ రెడ్డి తెలిపారు. శనివారం పోలీస్ స్టేషన్లో వివరాలు వెల్లడించారు. జడ్చర్ల పట్టణం బాదేపల్లి వీర శివాజీ నగర్ కు చెందిన కోయ ప్రణయ్ రెడ్డి, రాజు, ఎండి సమీర్, రియాజ్ ముఠాగా ఏర్పడి రైతులు పండించిన వరి ధాన్యం కల్లాల్లో ఉంచగా వీరు దొంగలించి జడ్చర్ల పట్టణంలో అమ్ముతున్నట్లు తెలిపారు.

వనపర్తి జిల్లాలో కొత్తకోట, చిన్నంబాయి, శ్రీరంగాపూర్, వీపనగండ్ల, పెబ్బేరు తదితర ప్రాంతాలలో మొత్తం తొమ్మిది దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. వీరు నుంచి 340,000 నగదు అశోక్ లేలాండ్ వాహనాన్ని సీజ్ చేసినట్టు తెలిపారు. వారి నుంచి రికవరీ చేసిన డబ్బులను బాధిత రైతులకు అందజేయడం జరుగుతుందని ఎస్సై తెలిపారు.

